

కాంగ్రెస్ నేతలపై కమలం కన్ను..



• 'సాగు'తున్న 'ఆపరేషన్ ఆకర్ష్'

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీజేపీ పాగా వేసేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆపరేషన్ ఆకర్ష్ అమలు చేయడం ప్రారంభించింది. కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలతో అసంతృప్తి నేతలను వారి పార్టీలో చేర్చుకోవడానికి పలువురు ప్రధాన కాంగ్రెస్ నేతలపై దృష్టి సారించినట్లు తెలిసింది. తొలుత బీఆర్ఎస్ నేతలపై దృష్టి సారించినా, ఆ మేరకు వర్కవుట్ కాకపోవడంతో కాంగ్రెస్ నేతలను చేర్చుకునే పనిలో పడింది. ఇప్పటికే పలువురు కాంగ్రెస్ నేతలతో మంతనాలు జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. కాగా బీజేపీ సీనియర్ నేతలు కొత్త నేతలకు ప్రాధాన్యతనివ్వడంపై గుర్రుగా ఉన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ నుండి బిజెపిలో చేరడానికి సుముఖతతో లేకపోవడంతో ఆపరేషన్ ఆకర్ష్‌లో ప్రతిష్టంభన ఏర్పడింది. అయినా రెండు నియోజకవర్గాలకు చెందిన నేతలతో ఇప్పటికే మంతనాలు జరిపారు. ఒకరితో లాభం కంటే నష్టం అధికంగా వుంటుందన్న సర్వే రిపోర్టుతో ఆగిపోయినట్లు సమాచారం. మరో నేత పార్టీ టికెట్ ఇవ్వకపోతే ఆలోచిస్తానని చెప్పారని సమాచారం. కీలక నేతలపైనే దృష్టి సారించిన చేరికల కమిటీ నాయకత్వం గట్టి నేతలను పార్టీలో చేర్చుకొని బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు షాక్ ఇవ్వాలని భావిస్తోంది. ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీల్లో నేతలు శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఒకవైపు పార్టీ టికెట్ చేజిక్కించుకోవడానికి కసరత్తు చేస్తూనే మరోవైపు నియోజకవర్గంలో అన్ని వర్గాలను టచ్‌లో పెట్టుకునే ప్రయత్నంలో నేతలు బిజీబిజీగా గడుపుతున్నారు. ఈ క్రమంలోనే పార్టీని బలోపేతం చేసుకోవడానికి ఒకవైపు బీఆర్ఎస్, మరోవైపు బీజేపీ పావులు కదుపుతున్నాయి. సమాజంలో పలుకుబడి వున్న వ్యక్తులను సైతం రంగంలోకి దించడానికి బీజేపీ నాయకత్వం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

వరంగల్ పార్లమెంటుపై నజర్..

వరంగల్ లోక్‌సభ (ఎస్సీ) నియోజకవర్గంపై బిజెపి నాయకత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిసింది. ఈ నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పట్టు బిగించి ఓటింగ్ శాతాన్ని గణనీయంగా పెంచుకోవడానికి ప్రయత్నం చేస్తున్నది. ఈ పార్లమెంటు నియోజకవర్గంలో 1982లో బీజేపీ అభ్యర్థి చందుపట్ల జంగారెడ్డి విజయం సాధించిన నేపథ్యంలో నియోజకవర్గంపై పట్టు సాధించడానికి ప్రయత్నిస్తున్నది. నాడు టీడీపీ మద్దతుతో విజయం సాధించిన ఈ పార్లమెంటు నియోజకవర్గంలో పరకాల, వర్ధన్నపేట, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల్లో గతంలో ఆ పార్టీ అభ్యర్థులు విజయం సాధించిన విషయం విదితమే. ఆ నియోజకవర్గాలతోపాటు మరికొన్ని నియోజకవర్గాలపై దృష్టిసారిస్తున్నారు. వర్ధన్నపేట, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల్లో ఆ పార్టీకి అభ్యర్థులు వున్నా పరకాల నియోజకవర్గంలో అభ్యర్థులు కరువయ్యారు. దీంతో కొత్త అభ్యర్థుల కోసం అన్వేషిస్తున్నారు. మిగతా నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి. అయితే బీజేపీ ఆకర్ష్ సక్సెస్ విషయంలో బీజేపీ సీనియర్ నేతలకు సైతం సందేహాలుండడం గమనార్హం.



రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ : సీపీ ఏవీ రంగనాథ్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు వరంగల్ సీపీ ఏవీ రంగనాథ్ తెలిపారు. బుధవారం కమలాపూర్ పోలిస్‌స్టేషన్ పరిధి భీంపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఇటీవల తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో ఆర్అండ్‌బీ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి సీపీ సందర్శించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించడంతోపాటు పలు సూచనలు చేశారు. వాహనాల వేగాన్ని తగ్గించేందుకు స్పీడ్ బ్రేకర్‌లు ఏర్పాటు, సెంట్రల్ లైటింగ్, సైన్ బోర్డులు, భీంపల్లి క్రాస్ వద్ద డివైడర్ల ఏర్పాటు చేయాలన్నారు. సర్వీసు రోడ్డు నుండి ప్రధాన రోడ్లను కలిపే సర్వీసు రోడ్లపై సైతం డివైడర్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక ఇంజనీరింగ్ విభాగం ఏర్పాటు చేశామన్నారు. రోడ్డు ప్రమాదాలు తరుచు జరిగే ప్రాంతాలను పరిశీలించి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ విభాగం అధికారులు నివేదికలందిస్తారన్నారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. కాజీపేట ఏసీపీ శ్రీనివాస్, రోడ్లు, భవనాలశాఖ డీఈ గౌస్, కమలాపూర్ సీఐ సంజీవ్, ఇంజనీరింగ్ విభాగం ఇన్స్‌పెక్టర్ విజయ్‌కుమార్, ఎస్సైలు సతీష్, చరణ్, సర్పంచ్‌లు దేవేందర్‌రావు, తిరుపతిరెడ్డి, ఉప్పల్ ఎంపీటీసీ సంపత్‌రావు, పీఏసీఎస్ చైర్మెన్ సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు.



దేవాదుల పనులు వేసవి లోపు పూర్తి కావాలి

• పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-సుబేదారి

దేవాదుల పనులు వేసవి లోపు పూర్తి కావాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. లేదంటే ఇబ్బందులొస్తాయని,త్వరలో దీనిపై సీఎం కేసీఆర్ సమీక్ష చేస్తారని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం దేవాదుల పనుల పురోగతి పై బుధవారం హనుమకొండ కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేవాదుల జిఈ ప్యాకేజీ కింద నాలుగు జిల్లాలు వరంగల్, హనుమకొండ, జనగామ, మహబూబాబాద్ జిల్లాలు వస్తాయన్నారు. గతంలో కాంట్రాక్టర్ పని చేయకపోతే సీఎం కేసీఆర్ వద్దకు వెళ్ళి రీ టెండర్ పెట్టించినా అనుకున్నంత మేర పనులు సాగడం లేదన్నారు. 6నెలలలో పూర్తి చేస్తామని హామీ ఇస్తే మూడేళ్ళు అవుతున్నా కావడం లేదని అన్నారు. లోపాలు సరి దిద్దుకుని పనులు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ గోపి, జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్య, చీఫ్ ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ఇంజనీర్లు, కాంట్రాక్టర్స్, అధికారులు పాల్గొన్నారు.

సుందరీకరణ పనులు పూర్తి చేయాలి

• ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

నవతెలంగాణ- హన్మకొండ

హనుమకొండ బాలసముద్రంలోని పిల్లల పార్కులో సుందరీకరణ పనులు త్వరగతిన పూర్తి చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అధికారులను ఆదేశించారు. వాక్ అండ్ టాక్ విత్ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా బుధవారం బాలసముద్రంలోని పిల్లల పార్కును ఆయన సందర్శించారు. పార్కులో త్వరితగతిన పనులను పూర్తిచేయాలని హార్టికల్చర్ అధికారిని ఆదేశించారు. నిర్వహణ లోపంతో పాడైపోతున్న యంత్రాలను సరిచేసి నిర్వహణ బాధ్యతను చేపట్టాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఆచార్యులు కూరపాటి వెంకట నారాయణ, కల్పలత సూపర్ బజార్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ హార్టికల్చర్ అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో నెంబర్ వన్ కావాలి

• మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

• వరంగల్ డీసీసీబీ బ్యాంక్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ- హన్మకొండ


లాభాల బాటలో పయనిస్తూ అనేక అవార్డులను పొందుతున్న వరంగల్ డీసీసీబీ బ్యాంక్ రాష్ట్రంలో నెంబర్ వన్ బ్యాంకుగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆకాంక్షించారు. బుధవారం డీసీసీబీ బ్యాంక్ డైరీ , క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్ భాస్కర్ తో కలిసి ఆయన హాజరై మాట్లాడారు. ఉద్యోగులకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. బ్యాంక్ చైర్మన్‌గా గతంలో పని చేసినందుకు బ్యాంక్‌పై పూర్తి అవగాహన ఉందని అన్నారు. అవినీతి ఆరోపణ లున్న వారు డైరెక్టర్ కోసం కొందరు వచ్చినా తాను ఆమోదించలేదని గుర్తు చేశారు. తాను బ్యాంక్ చైర్మన్‌గా ఉన్నపుడే ఆంధ్రలో ఉన్న బ్యాంక్స్ రికవరీ చూసి బాధ పడేవానని, అక్కడ 80 శాతం రికవరీ ఉంటే ఇక్కడ ఒకటి, రెండు బ్యాంక్ లలోనే అలాంటి రికవరీ ఉండేదని గుర్తు చేశారు. నేడు వారి కంటే రికవరీలో మన బ్యాంక్ ముందుందని హర్షం వ్యక్తం చేశారు. దళిత బంధు మొత్తం ఇందులో డిపాజిట్ చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. నూతన పాలక వర్గాన్ని మనస్పూర్తిగా అభినందిస్తున్నానని, బ్యాంక్ సహకార స్ఫూర్తి గొప్పదని అభినందించారు. అసంఘటిత కార్మికులను ఏకం చేసి 60 సంఘాలు చేశామని, వారికి రుణాలు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే అరూరి రమేష్ మాట్లాడుతూ లాభాల బాటతో పాటు అవార్డుల పంట పండిస్తున్నందుకు తమ సహకారం ఉంటుందని అన్నారు. బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు మాట్లాడుతూ.. ఈ బ్యాంక్ గతంలో 590 కోట్లతో 80వేల మందికి రుణాలు ఇవ్వగా మంత్రి, ఎమ్మెల్యేల సహకారంతో లక్షా11వేల మందికి రూ.1193 కోట్ల రుణాలు ఇచ్చామని అన్నారు. ఒకే ఏడాది రూ.350 కోట్ల రూపాయల రుణాలు ఇచ్చినందుకు జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రోత్ అవార్డ్ రావడం సంతోషంగా ఉందన్నారు. స్వయం సహాయక సంఘాలకు 100 కోట్ల రూపాయల రుణాలు ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ సహకార బ్యాంక్ అవార్డు వచ్చిందని ఉత్తమ ఎన్.పి. ఏ (నిరర్థక ఆస్తులు 4 శాతం నుంచి 3 శాతానికి తగ్గించనందుకు) తక్కువ కేటగిరీలో జాతీయ స్థాయిలో అవార్డు సాధించామన్నారు. కాగా ఈ ఏడాది 3 అవార్డులు వచ్చాయని అన్నారు. రూ. 27 కోట్ల రుణాలు ఇచ్చి 200మంది విద్యార్థులను విదేశాలకు పంపించామని అన్నారు. ఇంటి రుణాలు, చేనేత రుణాలు, సహకార సంఘాల బలోపేతం కోసం రుణాలు అందిస్తున్నామని 420 కోట్ల డిపాజిట్ ఉందన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలోని గ్రామీణ 9 జిల్లాలలో ఈ బ్యాంక్ 9 వ స్థానంలో ఉండేదని, నేడు రాష్ట్రంలో 3వ స్థానం వచ్చిందని అన్నారు. తాము వచ్చాక 8 కొత్త బ్రాంచీలు ఏర్పాటు చేశామని, 13 కొత్త బ్రాంచీలకు ప్రతిపాదనలు పంపించామని, వాటిని ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో 1200 ఉన్న మా గౌరవ వేతనాలు ఇపుడు రూ. 5 వేల నుంచి 15వేలు ఇచ్చుకునేలా ప్రభుత్వం అంగీకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, రైతు రుణ విమోచనా కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న, బ్యాంక్ డైరెక్టర్లు, రైతు సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-చిట్యాల

డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ దివాకర అధికారులకు సూచించారు బుధవారం మండలంలోని గోపాలపురం గ్రామంలోని ఏర్పాటు చేస్తున్న డబల్ బెడ్ రూమ్ నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయాలని అన్నారు. నాణ్యతతో నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామయ్య స్పెషల్ ఆఫీసర్ శైలజ, పీఆర్ఏఈ రవికుమార్, సర్పంచ్ రజిత తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ భూముల్లో వెలిసిన గుడిసెలు

• వందల సంఖ్యలో తరలిన నిరుపేదలు

నవతెలంగాణ - శాయంపేట

ప్రభుత్వ భూముల్లో ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇస్తామని సీపీఐ ఆధ్వర్యంలో భూ పోరాటం చేపట్టగా బుధవారం తెల్లవారుజాము నుండే వందల సంఖ్యలో నిరుపేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేశారు. మండల పరిధి ప్రజలు కుటుంబీకులతో ఆ ప్రాంతం చేరుకోవడంతో జాతరను తలపించింది. సీపీఐ ఆధ్వర్యంలో భూ పోరాటం చేస్తున్నామని గత పది రోజుల నుండి సమావేశాలు నిర్వహించడం, తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించడం, మంగళవారం అర్ధరాత్రి నుండి గుడిసెలు వేసుకోవాలని పిలుపునివ్వడంతో ప్రజలు చేరుకొని ఎంచుకున్న స్థలాల చుట్టూ చీరలు కట్టారు. స్థలాలను కబ్జా చేశారు. ఈ శిబిరానికి సీపీఐ జిల్లా కార్యదర్శి బిక్షపతి చేరుకొని మాట్లాడారు. నిరుపేదలకు స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. మండలంలోని రాతి ఖనిజ వనరుల చుట్టూ ఉన్న ప్రదేశాలలో నిరుపేదలు గుడిసెలు వేస్తుండడంతో క్రషర్ల మిల్లులు, క్వారీల భవిష్యత్తు ఏమిటని ప్రజలు చర్చించుకోవడం గమనార్హం. వామపక్షాలతోపాటు, దళిత సంఘాలు మొట్టమొదటిసారిగా భూ పోరాటం చేస్తుండడం ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొంటుండడంతో భూ పోరాటం పై ప్రధాన చర్చ కొనసాగుతోంది.



యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- హన్మకొండ

విద్యారంగ అభివృద్ధికి, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో యుటిఎఫ్ కృషి అభినందనీయమని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బుధవారం హనుమకొండలోని క్యాంపు కార్యాలయంలో యుటిఎఫ్ రాష్ట్ర శాఖ రూపొందించిన డైరీ, క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యా ర్థుల్లో ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే సోమశేఖర్, హనుమకొండ జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు ఎం సదాశివరెడ్డి, పెండెం రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్ రవీందర్ రాజు, జిల్లా కార్యదర్శులు సిఎస్ఆర్ మల్లిక్, ఎం శశిధర్ రెడ్డి, కే మోజేష్, ఎండీ స్టాలిన్ బేగ్, ఏ రాజారామ్, కే సదానందం, మెరుగు ప్రసన్న, హనుమకొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ లింగారావు, జిల్లా అకాడమిక్ సెల్ కన్వీనర్ తిరునగర్ శ్రీనివాస్, మండల బాధ్యులు సురేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

• సీఐటీయూ రాష్ట్ర నాయకులు సుంకరి వీరయ్య







నవతెలంగాణ-మహబూబాబాద్

రవాణా రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఇందుకు భవిష్యత్‌లో కార్మికులను ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సంఘర్షయాత్ర నాయకులు సుంకరి వీరయ్య వెల్లడించారు. సంఘర్షయాత్ర జీపు జాత బుధవారం మహబాద్ పట్టణానికి చేరుకుంది. స్థానిక జ్యోతిబాసునగర్ వద్ద ఆటోలు,ట్రాలీలు, కార్ల ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. కాగా ఈ యాత్ర ఈనెల 4న ఖమ్మంలో ప్రారంభమై 11వ తేదీన సంగారెడ్డిలో ముగుస్తుంది. సిఐటియు అనుబంధ తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సుంకర వీరయ్య, పి శ్రీకాంత నాయకత్వంలో యాత్ర సాగుతుంది. మానుకోటకు యాత్ర వచ్చిన సందర్భంగా ర్యాలీ అనంతరం ఆర్టీసీ బస్టాండ్ వద్ద సమ్మెట రాజమౌళి అధ్యక్షతన జరిగిన సభలో వీరయ్య మాట్లాడారు. రాష్ట్రంలో 12 లక్షల మంది రవాణా రంగంలో కార్మికులు ఉన్నారన్నారు. వారి సంక్షేమానికి ప్రభుత్వం పాటుపడాలన్నారు. 2006లో ఏఐ ఆర్టీడబ్ల్యుఎఫ్ ఆల్ ఇండియా కమిటీ ఇచ్చిన వినతి మేరకు వివి గిరి నేషనల్ ఇన్స్టిట్యూట్ వారు రవాణా రంగ కార్మికుల సమస్యలపై అధ్యయనం చేసి నివేదికని ఇచ్చారని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి రవాణా రంగ కార్మికులకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని చెప్పారు. కేరళ వామపక్ష ప్రభుత్వ తరహాలో తెలంగాణలో కూడా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎంవీ ఆక్ట్‌తో కార్మికులపై పెను భారం పడుతోందని అన్నారు. కార్మికుల సంపాదనలో సగానికి పైగా పెనాల్టీలు, పనిష్మెంట్లకే ఖర్చు అవుతోందన్నారు. వాహనాల రద్దీకి అనుగుణంగా రోడ్డు రవాణా రంగంలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీని మరింత బలోపేతం చేయాలని ఆర్టీసీ పరిరక్షించాలని, ఆర్టీసీ కార్మికులపై ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. తదితర సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పి శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఈ నెల 11న సంగారెడ్డిలో యాత్ర ముగుస్తుందని తెలిపారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ , జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్, కుమ్మరి కుంట్ల నాగన్న, గాడిపెల్లి శ్యామ్, నాగయ్య, ఆజాద్, తోట శ్రీనివాస్, దుర్గారావు, చాంద్, విక్రమ్, లింగయ్య, నాగరాజు, రమేష్, దర్గయ్య, కందనూరి శ్రీనివాస్, పోతుగంటి మల్లయ్య, దాసరి మల్లేష్ పాల్గొన్నారు.

రవాణా రంగ కార్మిక సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మరిపెడ

రవాణా రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి పి శ్రీకాంత్ అన్నారు. సంఘర్షయాత్ర జీపు జాత బుధవారం మరిపెడ మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక రాజీవ్ గాంధీ సెంటర్ నుండి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు వాహనాల ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో శ్రీకాంత్ మాట్లాడారు. జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి, మండల కన్వీనర్ దుండి వీరన్న, కో కన్వీనర్ కాగితపు రాంబాబు, జిల్లానాయకులు కొండ ఉప్పలయ్య, నందిపాటి వెంకన్న, తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ మండలం అధ్యక్షులు లచ్చిరాం నాయక్, మండల నాయకులు రాజు, నాగేశ్వరరావు, గోపయ్య, రంగ్య, వెంకన్న, తదితరులుతదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో ఐసీడీఎస్ ఉద్యోగి మృతి

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం అయ్యప్ప టెంపుల్ వద్ద మంగళవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఐసీడీఎస్ ఉద్యోగి అనిల్ కుమార్ వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఐసీడీఎస్ పీఓ రాధిక రెడ్డి తీవ్ర సంతాపం తెలిపారు. ఎంజీఎంకు వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించిఅ తక్షణ సాయంగా రూ.20వేల చెక్కు అందజేశారు. ఎస్ఐ రాజకుమార్ ఎ పంచనామా నిర్వహించారు. తోటి ఉద్యోగి మృతి పట్ల ఐసీడీఎస్ సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

కొయ్యూర్ ఎస్ఐకి సర్పంచ్ సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని కొయ్యూర్ నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన నరేశ్‌ను తాడిచెర్ల సర్పంచ్ సుంకరి సత్యనారాయణ బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మరోసారి దరఖాస్తుదారుల నిరసన



నవతెలంగాణ - ఆత్మకూరు

మండల పరిధి అక్కంపేట,పెద్దపూర్‌తోపాటు మరో గ్రామ పంచాయతీల సమాచారం కోసం ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి రాజును ఆర్టీఐ దరఖాస్తుతో వివరణ కోరగా మండల అధికారులు పొంతనలేని సమాధానాలు ఇచ్చారు. దీంతో అసహనానికి గురై ప్రజాప్రతినిధుల కాళ్ల మొక్కిన సంఘటనపై నవతెలంగాణలో 'అడిగిందొకటి.. ఇచ్చింది మరొకటి' అనే శీర్షికన కథనం ప్రచురిం చింది. మరుసటి రోజు కూడా ఎంపీఓ చేతన్ కు మార్ రెడ్డి, పెద్దాపూర్ కార్యదర్శి విధులకు హాజరు కాక పోవడం గమనార్హం. ఆర్టీఐ సమాచారం పట్ల ప్రజాప్రతినిధుల నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా బుధవారం దరఖాస్తుదారులు మరోసారి మండల ప్రజా పరిషత్ కార్యాలయం,పెద్దాపూర్ ఆయా గ్రామ పంచాయతీల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. తమకు సరైన సమాధానం వచ్చేంతవరకు ఉద్యమాలను ఆపబోమని హెచ్చరించారు. ఎంపీవో చేతన్ కుమార్ రెడ్డి, మండల అధికారులు రాజకీయ నాయకుల చేతుల్లో కీలుబొమ్మగా మారడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై డీపీఓ జగదీశ్వర్‌ను ఫోన్‌లో వివరణ కోరగా సమాచార హక్కు చట్టం ద్వారా బాధితులకు మండల అప్పిలేట్ అధికారిగా ఎంపీడీఓ సమాచారం ఇవ్వాల్సి ఉంటుం దన్నారు. ఒక్కో శాఖకు ఒక్కో అప్పిలేట్ అధికారి ఉంటారని, తనకు దాంతో సంబంధం లేదని తెలపడం గమనార్హం. భాదితులు ఏమి అడిగారొ అధికారులు ఏమిచ్చారో తనకు సమాచారం అందలేదని తెలిపారు. ఎంపీటీసీల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు కమలాపురం రమేష్, ఆత్మకూర్ సర్పంచ్ పర్వతగిరి రాజు, మాజీ ఎంపీటీసీ పరికరాల వాసు,అలువాల రవి, తనుగుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.




అంధుల ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేయాలి


• ఎన్పీ ఆర్డీ జిల్లా అధ్యక్షులు పొన్నం సంతోష్‌గౌడ్

నవతెలంగాణ-ములుగు

ఏజెన్సీ జిల్లా ములుగు కేంద్రంలో అంధ విద్యార్థుల కొరకు అంధుల ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేయాలని ఎన్పీ ఆర్డీ జిల్లా అధ్యక్షులు పొన్నం సంతోష్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలో అంధుల బ్రెయిలీ లిపి పితామహుడు ప్రపంచ అంధుల ఆరాధ్యుడు లూయిస్ బ్రెయిలీ 214వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ గతంలో కూడా పలుమార్లు కలెక్టర్‌కు, సంబంధిత జిల్లా అధికారులకు, ప్రజా ప్రతి నిధుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. అంధులు కూడా వారికి నచ్చిన రంగంలో విజయాలు సాధించేలా శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. వారి జీవనోపాధిని పెంపొందించే ప్రణాళికలను రూపొందించాలని అన్నారు. ఇందుకు తగిన నిధులను కేటాయించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే సీతక్క ప్రత్యేక చొరవ తీసుకొని అసెంబ్లీలో అంధ విద్యార్థుల ప్రత్యేక పాఠశాల ఏర్పాటు, నిధుల కేటాయింపు ప్రస్తావన చేయాలన్నారు. అధికార పార్టీ ఎంపీ ప్రజా ప్రతినిధులు కూడా సహకరించాలని కోరారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి గఫూర్ పాషా, సీఐటీయూ జిల్లా నాయకులు గుండెబోయిన రవిగౌడ్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రత్నం ప్రవీణ్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు సంజీవ్,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక







నర్సరీలపై పర్యవేక్షణ చేపట్టాలి

- అడిషనల్ డీఆర్‌డీఓ రవి

నవతెలంగాణ - శాయంపేట

గ్రామ నర్సరీలలో మొక్కల పెంపకంపై సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అధికారులు కూడా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని అడిషనల్ డిఆర్డిఓ ఎస్. రవి అధికారులకు సూచించారు. మండలంలోని సూరంపేట, గట్లకానీపర్తి గ్రామాలలోని నర్సరీలను బుధవారం ఆయన సందర్శించి పరిశీలించారు. పూల, పండ్ల మొక్కలు ఎదిగి ఉండడం పై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి అధ్యక్షతన రివ్యూ సమావేశంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ప్రతిరోజు 25 మంది ఉపాధి కూలీలతో పనులు చేయించాలని సూచించారు. జాబ్ కార్డు కు ఆధార్ కార్డు ఆన్లైన్లో లింక్ చేయాలని ఉపాధి సిబ్బందికి సూచించారు. ఎన్.ఎం.ఎం.ఎస్ అప్లికేషన్ ప్రతిరోజు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీ ఓ రంజిత్ కుమార్, ఏపీవో అనిత, ఈసి, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వైయస్సార్‌టీపీ పట్టణ కమిటీ నియామకం

నవతెలంగాణ-భూపాలపల్లి





వైయస్ఆర్ టీపీ భూపాలపల్లి పట్టణ కమిటీని నియమించినట్లు జిల్లా పార్టీ అధ్యక్షుడు అప్పం కిషన్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పట్టణ కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా కస్తూరి రమేష్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కనుమల్ల రాజు నియామకమయ్యారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పార్టీలో కమిటీ నియామకాలు జరుగుతున్నాయని అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రం రాజీవ్ నగర్ కాలనిలో నివాసముంటున్న కస్తూరి రమేష్ మొదటి నుండి వైయస్ రాజశేఖర్ రెడ్డి నీ అభిమానించే కార్యకర్త అని అన్నారు. నాటినుండి కాంగ్రెస్ పార్టీలోనే పనిచేయడం జరిగిందని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీలో కొమ్ములాటల వల్ల కార్యకర్తలని పార్టీ గుర్తించట్లేదని అసలైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వైఎస్ఆర్ తోనే ఉంటారని తెలిపారు. రేవంత్ రెడ్డి పీసీసీ నియామకం తర్వాత టిడిపిలో పనిచేసిన వారికే ప్రాతినిధ్యం ఇస్తున్నారని, అసలైన కాంగ్రెస్ కార్యకర్తలకు అవకాశం కల్పిస్తలేరని, అందుకే షర్మిల ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీలో రమేష్ కొద్దినెలలుగా పనిచేస్తున్నాడని తెలిపాడు. కనుమల రాజు పార్టీ ప్రారంభిం చినప్పటి నుండి పార్టీకి విధేయుడుగా పనిచేస్తున్నాడని ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేశాడని, భూపాలపల్లి నియోజకవర్గంలో షర్మిల ప్రజా ప్రస్థాన పాదయాత్రను విజయవంతం చేసినందుకు వైఎస్ షర్మిల గుర్తించి భూపాలపల్లి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారన్నారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

జిల్లాస్థాయి శిక్షణా తరగతులు : సీపీఐ

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

జనవరి 5,6,7 తేదీలలో మడికొండలో నిర్వహించే ప్రజానాట్యమండలి జిల్లాస్థాయి శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సంబంధిత కరపత్రం ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. కళాకారులకు పెన్షన్స్, ఇళ్ల స్థలాలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా కవులు కళాకారులు తమ కళారూపాలతో ప్రజలను చైతన్యం చేస్తూ మలి దేశ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని అన్నారు. రోజురోజుకు మూఢనమ్మకాలను ప్రభుత్వాలు పెంచి పోషిస్తూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నాయాన్నరు. పేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదని, రానున్న రోజుల్లో ప్రజానాట్యమండలి ఆధ్వ ర్యంలో కళాకారులు కవులు ప్రజలను చైతన్యపరిచేలా కళారూపాలు ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దలేష్, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి కొట్టాపాక రవి, జిల్లా అధ్యక్షులు గడ్డం రాజనర్సు, జిల్లాసభ్యులు మాలో శంకర్, మాధురి, రాసమల దీన, కోరపల్లి జ్యోతి, మమత, రెంటాల శ్యామ్, సంపత్, రచన,వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

నవోదయలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

నవతెలంగాణ - శాయంపేట

మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాలలో బుధవారం వాసన్ ఐ కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో 300మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. నేత్రాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి నేత్ర వైద్యులు విద్యార్థులకు వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మామిడి పృథ్వీ మాట్లాడుతూ వాసన్ ఐ కేర్ ఆస్పత్రి యజమాన్యం పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. వైద్య సిబ్బంది అనిత, విష్ణు, వినయ్, పాఠశాల డైరెక్టర్ మామిడి అనురాధ, పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

నవతెలంగాణ-వెంకటాపూర్

మండలంలోని నరసింగాపూర్ గ్రామానికి చెందిన ఈ భాగ్యలక్ష్మికి మంజూరైన రూ.60వేల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బుధవారం ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, జెడ్పిటిసి గై రుద్రమదేవి అశోక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి అందజేశారు. ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ చొరవతో చెక్కును అందజేసినట్టు తెలిపారు. ప్రతి కార్యకర్తకు సంక్షేమ పథకాలు అందుతాయని అధైర్యపడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మేడ బోయిన అశోక్ , మండల అధికార ప్రతినిధి ముడిగే రాజ్ కుమార్, జాగృతి జిల్లా నాయకులు అంతటి రాము, మాజీ సర్పంచ్ భాష వేణి జ్ఞానేందర్ పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లతో కార్మిక వర్గానికి ముప్పు

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట బిక్షపతి

నవతెలంగాణ -హనుకొండ

లేబర్ కోడ్లతో కార్మిక వర్గానికి ముప్పు వాటిల్లుతుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట బిక్షపతి అన్నారు. బుధవారం బాలసముద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఆఫీస్ బేరర్ల సమావేశం జిల్లా అధ్యక్షుడు జక్కు రాజు గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బిక్షపతి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజాసమస్యలను, కార్మికవర్గ సమస్యలను గాలికొదిలేసి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తోందన్నారు. కార్మిక చట్టాలను సవరించి యాజమాన్యాలకు అనుకూలంగా శ్రామికుల శ్రమను దోచే విధంగా తయారు చేసి కార్మికులను కట్టుబానిసలుగా చేస్తోందని విమర్శించారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించడం సిగ్గుచేటన్నారు. ఎనిమిది గంటల పనిదినాన్ని అవహేళన చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం బిజెపి పాలిత రాష్ట్రాల్లో పన్నెండు గంటల పనిదినాన్ని అమలు చేస్తుందన్నారు. సుప్రీంకోర్టు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయకుండా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల శ్రమను దోచుకుంటున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. నూతన పరిశ్రమను స్థాపించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ నిరుద్యోగుల సంఖ్య మరింత పెంచిందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచడం వల్ల రవాణా ఛార్జీలు పెరగడంతో పాటు నిత్యావసర ధరలు పెరిగాయన్నారు. కార్మిక చట్టాల పరిరక్షణ, ప్రభుత్వరంగ సంస్థల రక్షణకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ ఆఫీస్ బేరర్లు మద్దెల ఎల్లేష్, బొట్ల ప్రభాకర్, మంచాల తిరుపతి, ఈదునూరి వెంకన్న, మాలోత్ శంకర్, ఆదరి రమేష్, రాజేందర్, శివకుమార్, రాంగోపాల్‌చారి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా యువజన ఉత్సవాల పోటీలు-2023 విజయవంతం

నవతెలంగాణ-ములుగు



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ములుగు జిల్లా డీఎల్ఆర్ గార్డెన్‌లో బుధవారం మొదటిసారిగా జిల్లా యువజన ఉత్సవాలు-2023 పోటీలు నిర్వహింయచారు. జిల్లా కలెక్టర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల సమర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లాలోని యువత ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు. కాగా ఫోక్ సాంగ్స్, డాన్స్‌లో వివిధ గ్రూపుల వారు ఉత్సాహంగా పాల్గొని నిర్వహించిన ప్రదర్శన అలరించింది. కబడ్డీ, డిజిటల్ ఇండియా 21 సెంచరీ స్కిల్స్, ఇండియా మదర్ ఆఫ్ ది డెమోక్రసీ ఎడ్యుకేషన్ పాలన అంశాలపై ఉపన్యాసాల పోటీలు నిర్వహించారు. విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించనున్నారు. కాగా పోటీల్లో పాల్గొన్న వారందరికి సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణయతలుగా నరసింహ, సంధ్య, రవి,7 శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు మల్లయ్య వేణు, జనార్ధన్,లావణ్య కుమార్, రమేష్, అస్లిలాల్ తదితర క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి అధ్యక్షత జిల్లా యువజన, క్రీడల అధికారి పివి రమణచారి హాజరై మాజీ ఎంపి సీతారాం నాయక్, సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్,ఎస్సీ కార్పొరేషన్ అధికారి తుల రవి ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేశారు.

13 నుంచి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల జాతర

- వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఐనవోలు



ఈ నెల 13నుండి ఉగాది వరకు ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల జాతర నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. బుధవారం మండలంలోని ఆలయ ప్రాంగణంలో సంబంధిత వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం సంబంధిత ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. జాతరకు వచ్చే సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసి జాతరను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఐనవోలు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలానికి చెందిన 26 మంది కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.26లక్షల3వేల16 విలువైన చెక్కులను, 8మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు రూ.లక్షా 80వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు, ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు, మండల అధ్యక్షులు శంకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్‌గౌడ్, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ మజ్జిగ జైపాల్, ఈవో అద్దంకి నాగేశ్వరరావు, మండల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ నాయకత్వంలో సుభిక్ష పాలన : ఎమ్మెల్యే చల్లా

నవతెలంగాణ-ఆత్మకూర్



ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సుభిక్ష పాలన అందించి కొత్త ఒరవడిని సృష్టించారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామంలో రూ.20.00 లక్షలతో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామాలలో జరిగిన అభివృద్ధి పనులతో గ్రామాల రూపురేఖలు మారాయన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి అమలు చేస్తామని తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి సంబంధిత పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, సర్పంచ్ మచ్చిక యాదగిరి, జెడ్పీటీసీ రాధిక రాజు, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి, జిల్లా నాయకులు దుంపలపల్లి బుచ్చిరెడ్డి, పీఆర్ డీఈ లింగారెడ్డి, ఏఈ లత, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అర్హత సాధించిన అభ్యర్థులకు మెయిన్స్‌లో అవకాశం కల్పించాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



పోలీస్‌శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం ప్రభుత్వం నిర్వహించిన ఈవెంట్స్ రన్నింగ్ లో అర్హత సాధించిన ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్‌లో అవకాశం కల్పించాలని భారత డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దోగ్గెల తిరుపతి, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మస్క సుధీర్ డిమాండ్ చేశారు. హనుమకొండ రాంనగర్ సుందరయ్య భవన్‌లో బుధవారం యువజన సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి, సుధీర్ మాట్లాడారు. మల్టీ ప్రశ్నలకు సంబంధించిన హైకోర్టు ఆర్డర్‌ను అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని, ప్రిలిమ్స్‌లో తప్పుగా వచ్చిన ప్రశ్నలకు మార్కులు కలపాలని డిమాండ్ చేశారు. పాత పద్ధతిలోనే ఈవెంట్స్ నిర్వహించకుండా కొత్త పద్ధతిలో ఈవెంట్స్ నిర్వహించడం వల్ల చాలామంది నిరుద్యోగులు అర్హత సాధించలేకపోయారని, ప్రభుత్వ నిర్లక్ష్యంతో అభ్యర్థులు నష్టపోయారని, ఉద్యోగాలు ఇస్తామంటూనే, అనేక ఆంక్షలు పేరుతో ఇబ్బందులకు గురి చేసిందని విమర్శించారు. రన్నింగ్లో అర్హత సాధించిన వారికి అవకాశం కల్పించాలని హైకోర్టు ఆర్డర్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, జిల్లా సహాయ కార్యదర్శి ఓర్స చిరంజీవి, ఏఐవైఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ అఫ్రూజ్, యువజన సంఘాల నాయకులు, మోతే సతీష్, సుచందర్ పాల్గొన్నారు.

అందరినీ ఆకట్టుకున్న టీఎల్ఎం మేళా...



నవతెలంగాణ-ఎలకతుర్తి

మండలంలోని దామెర జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమంలో, భాగంగా రెండు రోజుల బోధనోపకరణ మేళా నిర్వహించారు. జెడ్పి చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్, మండల అధ్యకురాలు మేకల స్వప్న హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తయారు చేసిన బోధనోపకరణాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మండలం లోని వివిధ పాఠశాలల నుండి ఒక్కొక్కరు నాలుగు సబ్జెక్టు లకు సంబంధించి బోధనోపాకరణాల ను తీసుకురాగా ఉత్తమ 20 ప్రదర్శనలు జిల్లా స్థాయి మేళాకు ఎంపిక చేస్తారని అన్నారు. హెడ్మాస్టర్ మండల సాంబశివరెడ్డి, మండల విద్యాధికారి ఈసరి రవిందర్, బావుపేట్,ఎల్కతుర్తి కాంప్లెక్స్ హెడ్మాస్టర్స్ ఎల్ మనోహర్‌నాయక్, యం.విజయలక్ష్మి, సర్పంచ్ చల్లా రవిందర్‌రెడ్డి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ గొర్రె రాధిక, సీఆర్పీలు రమేష్,రాజు,రవికుమార్ ,పాల్గొన్నారు.

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని మొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఎంఈఓ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండలస్థాయి టీఎల్ఎం (టీచింగ్, లర్నిగ్, మెటీరియల్) మేళాను డీసీఈబీ జిల్లా సెక్రటరీ చంద్రశేఖర్, మండల ప్రత్యేక అధికారిని సునిత, తహసీల్దార్ సుమన్, ఎస్సై శ్రీధర్, మెడికల్ ఆఫీసర్ నాగరాణి, నవత, సర్పంచ్ పద్మ వెంకట్ రెడ్డి హాజరై ఎగ్జిబిట్‌ల స్టాల్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బోధన అభ్యసన సామాగ్రి విద్యార్థుల సృజనాత్మకత ఆలోచనలకు దోహదం చేస్తుందని తెలిపారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తయారు చేసిన బోధన ఉపకరణాలు ఉపయోగకరంగా ఉన్నాయని వారిని కొనియాడారు. ప్రతి అంశంనుంచి 4 చొప్పున మొత్తం 12 బోధనోపకరణాలను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేసి, వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. నోడల్ ఆఫీసర్ సారంగపాణి, ప్రధానోపాధ్యాయులు నరసింహా స్వామి, రమేష్, సదానందం, ఎస్ఎంసి చైర్మన్ గోపాల్ రెడ్డి,ఆర్పీ లు,



ఎమ్మార్సీ సిబ్బంది, సీఆర్పీలు పాల్గొన్నారు.



నవతెలంగాణ-వేలేరు

వేలేరు మండల విద్యావరుల కేంద్రం లో మండలస్థాయి తొలిమెట్టు బోధనాభ్యసనా సామాగ్రి ప్రదర్శనను ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి మహేష్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీపీ కేసిరెడ్డి సమ్మిరెడ్డి, ఎంపీడీఓ జవహర్ రెడ్డి పాల్గొని కాంప్లెక్స్ హెచ్ఎంలు నాగకుమారి, నవీన్ కుమార్ తో కలిసి బుధవారం ప్రారంభించారు. మండల ఉపాధ్యాయుల బోధనాభ్యసన పరికరాలను తిలకించారు. విద్యార్థులలో విద్యాభ్యసన సామర్థ్యాల పెంపుదలకు ఉపాధాయుల కృషిని వారు అభినందించారు. ముగింపు సమావేశంలో మహేష్ నాయక్ మాట్లాడారు. అనంతరం 20 టిఎల్ఎం విజేతలకు ప్రశంసాపత్రం పత్రం అందజేసి జిల్లాస్థాయికీ పంపించనున్నట్టు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆర్పీలు, సీఆర్పీలు మొగిలిచెర్ల శ్రీనివాస్, సీహెచ్ రాజ్ కుమార్, వెంకటేశ్, కే రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - ఐనవోలు

ఐనవోలు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా బోధనోపకరణ మేళా బుధవారం నిర్వహించారు. ఏఎంఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ ఏ వెంకటేశ్వరరావు, ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ తాళ్లపల్లి రమేష్, మండల నోడల్ ఆఫీసర్ రామకృష్ణ, పున్నెల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు పి.శ్రీహర్షుడు, మాధవి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉపాధ్యాయుల బోధనోపకరణాలను పరిశీలించారు. కాగా జిల్లాస్థాయి మేళాకు 22 ప్రదర్శనలను ఎంపిక చేశారు. హెడ్మాస్టర్లు శ్రీనివాస్ రెడ్డి కృష్ణమూర్తి, మండల్ రిసోర్స్ పర్సన్స్ చుంచుకాల లింగారావు, బి బ్రహ్మచారి, మనోహర్‌రావు, స్వప్న వేణుగోపాల స్వామి అశోక్ పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లి



భూపాలపల్లి పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై ప్రశాంత్ ను బుధవారం ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడేపాక సంజీవయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రేణికుంట్ల మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల సతీష్ ,నియోజకవర్గ ఇన్చార్జి శిలపాక హరీష్ ఉన్నారు.

బైక్‌ను ఢీకొట్టిన లారీ.. వ్యక్తి మృతి

నవతెలంగాణ-గణపురం

మండలంలోని కర్కపల్లి జాతీయ ప్రధాన రహదారిపై మంగళవారం అర్ధరాత్రి ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై అభినవ్ తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి మండలం నందిగామ కు చెందిన మురారి అతని తండ్రి లక్ష్మయ్యను హనుమకొండ హాస్పిటల్‌కి తీసుకు వెళ్ళాడు. రాత్రి కావడంతో లక్ష్మయ్యను హనుమకొండ బస్టాండ్‌లో బస్సు ఎక్కించాడు. మురారి తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కేటీపీపికి బొగ్గు తీసుకువచ్చేందుకు ఉప్పల్ వెళుతున్న లారీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో మురారి అక్కడికక్కడే మృతిచెందాడు. ఎస్సై వివరాలు సేకరించి రేగొండ, పరకాల, పోలీసులకు సమాచారమిచ్చారు. రేగొండ పోలీసులు అప్రమత్తమై లారీలను నిలిపివేశారు. ఓ లారీ టైర్లకు రక్తపు మరకలు ఉండడంతో డ్రైవర్ ను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నట్లు ఎస్సై వివరించారు.



యువత కళల్లో రాణించాలి : కలెక్టర్

నవతెలంగాణ - ములుగు

జిల్లా యువత కళల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని డీఎల్ఆర్ గార్డెన్స్ లో జిల్లా యువజన సర్వీసులు, క్రీడల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లాస్థాయి జానపద నృత్యాలు, జానపద గీతాలు, కబట్టి, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద ను స్ఫూర్తిగా తీసుకొని యువత చదువుతోపాటు సాంస్కృతిక రంగంలో రాణించాలని అన్నారు. ములుగు జిల్లా ఏర్పాటైనప్పటినుండి యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారి యువజన ఉత్సవాలు అని అన్నారు. జిల్లాస్థాయి పోటీ ల్లో ఎంపికైన విజేతలను రాష్ట్రస్థాయిలో పాల్గొనే అవకాశం కల్పిస్తారని రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారిని జాతీయస్థాయిలో పాల్గొనే అవకాశం కల్పిస్తారని అన్నారు. జిల్లా నలుమూలల నుండి ఆయా కళాశాలల విద్యా ర్థులు వివిధ మండలాల నుండి వచ్చిన యువకులు యువజన ఉత్సవాల పోటీలలో పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన జానపద నృత్యాలు, జానపద గీతాలు ఆకట్టుకున్నాయి. జిల్లా యువజన సర్వీసులు క్రీడల శాఖ అధికారి పి వెంకటరమణచారి, న్యాయ నిర్ణయితలుగా నరసింహ, తాడిచెర్ల రవి, సంధ్యా రాణి, అమ్మిన శ్రీనివాసరావు, పిఈటిలు చేరాలు, మల్లయ్య, వేణు, మధు అయా పాఠశాలల ఉపాధ్యాయులు కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరాల పట్ల అవగాహన

నవతెలంగాణ-పలిమెల

మండలంలోని పంకెన కేజీబీవీ విద్యార్థులకు ఎస్సై అరుణ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై బుధవారం అవగాహన కల్పించారు. కెజిబివి పాఠశాలలో సందర్శనలో భాగంగా ఎస్సై అరుణ్ సిబ్బందితో కలిసి పాఠశాలను సందర్శించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ బ్యాంక్ మోసాలు, ఏటీఎం మోసాలు, మల్టీ లెవల్ మార్కెటింగ్, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మొబైల్ కి వచ్చే ఓటీపీలను ఇతరులతో పంచుకోవద్దని తల్లితండ్రులకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్పిఎఫ్ సిబ్బంది, ప్రధానోపాధ్యాయురాలు కనకలక్ష్మి కెజిబివి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సాంబశివరెడ్డి సేవలు అభినందనీయం

- స్పిక్ రీజనల్ మేనేజర్ జగదీష్ పాటిల్

నవతెలంగాణ-మంగపేట

వ్యవసాయ రంగంలో జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ డైరెక్టర్ నాం రెడ్డి సాంబశివరెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయమని స్పిక్ ఫెర్టిలైజర్స్ వరంగల్ రీజనల్ మేనేజర్ జగదీశ్ పాటిల్ అన్నారు. బుధవారం ఆరుతడి పంటల ములుగు జిల్లా కోఆర్డినేటర్‌గా బాధ్యతలు స్వీకరించిన సాంబశివరెడ్డిని అభినందించిన జగదీశ్ పాటిల్ జ్ఞాపికను బహుకరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో సాంబశివరెడ్డి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. స్పిక్, గ్రీన్ స్టార్ ఫెర్టిలైజర్స్ సంస్థలు వ్యవసాయ రంగానికి ఇప్పటికే ఎన్నో సేవలను అందిస్తున్నాయని, భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలను చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం సాంబశివరెడ్డి మాట్లాడుతూ తనకు సహకరిస్తున్న స్పిక్ ఫర్టిలైజర్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఆరుతడి వరిసాగు పథకానికి రైతులందరూ దరఖాస్తు చేసుకొని ఆర్థిక ప్రయోజనాలను పొందాలన్నారు. గ్రామాలకు వచ్చే సిబ్బందికి రైతాంగం తమ పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకం జిరాక్స్ కాపీలను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పిక్ డెవలప్మెంట్ ఆఫీసర్ పవన్ కుమార్ రెడ్డి, సేల్స్ ఆఫీసర్ శ్రీనివాస్, అరుణ్ పాల్గొన్నారు.



పీహెచ్‌సీని జెడ్పీ సీఈఓ సందర్శన

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల పరిధి కాళేశ్వరం పీహెచ్‌సీని బుధవారం మండల ప్రత్యేక అధికారి, జెడ్పీసీఈఓ రఘువరన్ సందర్శించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ సుస్మితను కంటి వెలుగు కార్యక్రమం ముందస్తు సన్నాహాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో శంకర్, కాళేశ్వరం ఎంపీటీసీ రేవెల్లి మమతఆరోగ్య విస్తరణ అధికారిస్వామి సూపర్వైజర్ సమ్మక్క వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.



పలిమెలలో కార్డన్ సెర్చ్

నవతెలంగాణ-పలిమెల

కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా పలిమెల మండల కేంద్రంలో బుధవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి మహదేవపూర్ సీఐ కిరణ్ పాల్గొని గ్రామస్తులతో సమావేశమై మాట్లాడారు. అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొద్దని, మావోయిస్టులకు సహకరించవద్దని తెలిపారు. పిల్లలను ఉన్నతంగా చదివించాలని గ్రామస్తులకు సూచించారు. పిల్లలను ఉన్నత మార్గంలో పెంచాలని వారికి మంచి భవిష్యత్తును కల్పించాలని కోరారు. అనంతరం గ్రామంలోని యువతకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలిమెల ఎస్సై అరుణ్, సివిల్, సీఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం... భాద్యులపై చర్యలు...

మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి సత్యవతి

నవతెలంగాణ-చిన్నగూడూరు



మండలంలోని మంగోళీగూడెం గ్రామానికి చెందిన 8 మందికి ఇటీవల కురవి పోలీస్ స్టేషన్ పరిధి శివారులో గ్రానైట్ లారీ ఆటోను ఢీకొట్టడంతో ముగ్గురు చనిపోయారు. ఐదుగురికి తీవ్ర గాయాలు అయినా సంఘటన చోటు చేసుకుంది. బుధవారం గిరిజన శాఖ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ మతుల కుటుంబాలను, గాయాలైన బాధితులను పరామర్శించారు. వ్యక్తిగతంగా చనిపోయిన కుటుంబానికి రూ.10వేలు తీవ్ర గాయాలైన వారికి రూ.5వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. చనిపోయిన సుమన్, శ్రీకాంత్, నవీన్ కుటుంబాలకు ఆఎ ద్బాంధు పథకం ద్వారా ఆదుకుంటామని హామీఇచ్చారు.గాయాలతో ఉన్న లింగంపల్లి రాంబాబు, లూనావత్ వీరన్నలను పరామశించారు. మెరుగైన వైద్యం కోసం నిమ్స్‌కు తీసుకెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. వైద్యానికి అయ్యే ఖర్చును ఎల్వోసీ ద్వారా ఇప్పిస్తానని తెలిపారు. ఖమ్మం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్న శేఖర్ ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకోని మెరుగైన వైద్యం అందించాలని కోరారు. గ్రానైట్ లారీ డ్రైవరును, ఓనర్లను పట్టుకొని రిమాండ్‌కు పంపించామని తెలిపారు. చనిపోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని వారి పిల్లలకు నాణ్యమైన విద్య అందించే విధంగా చూస్తామన్నారు. అదేవిధంగా జీవన ఉపాధి కల్పించే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ దష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ డేవిడ్, బీఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, సర్పంచ్ నవీన్, మహబూబాబాద్ డీఎస్పి సదయ్య, తొర్రూరు డీఎస్పి రఘు, మరిపెడ సీఐ సాగర్, ఎస్సై రవి, తాహసిల్దార్ రామకష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో కంటివెలుగు విజయవంతం చేయాలి

అధికారులకు మంత్రి హరీష్ రావు ఆదేశం

నవతెలంగాణ-మహబూబాబాద్

కంటి వెలుగు కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు తమ సంపూర్ణ భాగస్వామ్యం అందించి విజయవంతం చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు ఆదేశించారు. బుధవారం హరీష్ రావు హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్లో కలెక్టర్ శశాంక అధికారులు పాల్గొన్నారు. కంటి వెలుగు విజయవంతం కోసం 927డాక్టర్ లను నియమించామని, ఇప్పటికే జిల్లాకు 7లక్షల కళ్ళజోడులు చేరాయన్నారు. 30లక్షల మందికి రీడింగ్ కళ్ళ జోడ్లు,20లక్షల మందికి ప్రిస్క్రిప్షన్ కళ్ళజోడులుతో కలిపిమొత్తంగా 50వేల కళ్ళజోడులు అందుతాయి అన్నారు. ప్రతి కళ్ళజోడుకు బార్‌కోడ్ వుంటుందని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో సిబ్బంది ప్రతి ఒక్కరికీ 1500రూలు.చొప్పున ఇస్తూ భోజన సౌకర్యం కల్పిస్తున్నామని, ఉదయం 9గంటలకే కంటి వెలుగు పరీక్షలను ప్రారంభించాలని ఆదేశించారు. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు కార్యక్రమంలో భాగస్వామ్యం అందించి కంటివెలుగు కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. నిర్వహణ ఖర్చుల కొరకు గ్రామపంచాయతీకి1000రూలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. జనవరి 18వ తేదీ నుండి ప్రారంభించబోయే కంటి వెలుగు కార్యక్రమం కొరకు 12వ తేదీ లోపు కంటివెలుగు కార్యక్రమ విజయవంతానికి గ్రామ స్థాయి సమావేశాలు పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో, మున్సిపాలిటీలలో మైక్ ల ద్వారా ప్రతి ఒక్కరికి సమాచారం అందేలా ప్రచారం చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమానికి 15000టీమ్స్ 100రోజులపాటు 16513కేంద్రాలలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని, గ్రామపంచాయతీలో ప్రతి రోజూ 1000మంది పరీక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షించిన వెంటనే రీడింగ్ కళ్ళ జోడ్లు ఇవ్వాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమం పైఅవగాహన కొరకు గ్రామ మండల స్థాయిలో సమావేశాలు అవసరమని ఆ తీరుగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ రోజు ఈ గ్రామంలో జరుగుతుందని తెలిసే విధంగా ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో మొట్టమొదటి సారిగా కంటి వెలుగు చేపట్టి 1,54కోట్లమందికి కంటి పరీక్షలు చేసి 54లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు అన్నారు.

రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ మంచి కార్యక్రమం అని, సిఎం దూర దృష్టితో ఏర్పాటు చేశారని, కంటి వెలుగును విజయవంతం చేయాలన్నారు. మంత్రి సబిత మాట్లాడుతూ సిఎం కన్న కొడుకులాగా ఆరోగ్యసమస్యలు తెలుసుకోవడం ఎంతో అదృష్టమన్నారు. మున్సిపల్ కమిషనర్ అరవింద్ కుమార్ మాట్లాడుతూ మున్సిపాలిటీలలో కంటివెలుగు పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామపంచాయితీలకు రోజుకు వెయ్యి రూపాయలు కేటాయించామని షామియానా వేయాలని, త్రాగునీటి ఏర్పాట్లు చేయాలన్నారు. ఎస్.హెచ్.జి.మహిళల సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. కమీషనర్‌లతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తామన్నారు. అనంతరం మహబూబాబాద్ కలెక్టర్ కార్యాలయం నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లోరాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూజిల్లాలో 461 గ్రామ పంచాయితీలకు 38 టీంలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. జిల్లాలోని గంగారం వంటి మండలాల్లో ఏజెన్సీ ప్రాంతాలలోని హ్యాబిటేషన్స్ సుదూర ప్రాంతాల్లో ఉన్నాయని, రహదారి లేని అటవీ గ్రామాలకు వెళ్లి కార్యక్రమం చేపట్టేందుకు అదనపు నిధుల మంజూరుకు అనుమతించాలని కోరారు.12వ తేదీలోగా 3జిల్లాల్లో అన్ని ఏర్పాట్లు చేస్తామని, తెలుపగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ పర్యటనలో కంటి వెలుగు శిబిరాన్ని తప్పనిసరిగా సందర్శించాలని మంత్రి సూచించారు. గ్రామపంచాయతీ లలో కంటివెలుగు బోర్డ్‌లు ఏర్పాటు చేసి కంటి వెలుగు పరీక్షల తేదీలు ప్రదర్శింప చేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జడ్పీ చైర్మన్ కుమారి అంగోత్ బిందు,జిల్లా కలెక్టర్ శశాంక, పార్లమెంటు సభ్యులు మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందరరావు, మహబూబాబాద్, ఇల్లందు ఎమ్మెల్యేలు బాణోత్ శంకర్ నాయక్, హరిప్రియ అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, మున్సిపల్ చైర్మన్‌లు, అధికారులు పాల్గొన్నారు.

పోడు భూములను అర్హులకు ఇవ్వకుంటే ఊరుకోం

అవినీతికి పాల్పడిన బీట్ ఆఫీసర్ శ్రీధర్‌ను సస్పెండ్ చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి డిమాండ్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



కేసముద్రం మండలంలోని తౌర్య తండా గ్రామపంచాయతీ పరిధిలోని చంద్రు తండాలో ఉన్న పోడు భూములను అర్హులకు ఇవ్వకుంటే ఊరుకోమని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం ధర్మన్న భవనంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బి.విజయసారథి మాట్లాడుతూ చందు తండాకు చెందిన నిరుపేద గిరిజనలు 12 మంది భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకత్వం లో2001 సంవత్సరం నుండి 16 ఎకరాల భూమిలో పోడు సాగు చేసుకుని జీవిస్తున్నారు. నేల తల్లిని నమ్ముకొని పోడు చేసుకుని తమ కుటుంబాలను పోషించుకున్న గిరిజన రైతులపై ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా దాడులు చేస్తూ, పంట చేనులను నాశనం చేస్తూ, వారిపై అక్రమ కేసులు పెట్టడం జరిగిందన్నారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోడు యాత్ర నిర్వహించడం వలన రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి అటవీహక్కుల చట్టం ప్రకారం పోడు రైతులకు హక్కు పత్రాలు ఇచ్చేందుకు సత్యవతి రాథోడ్‌ను చైర్మన్‌గా కమిటీని వేయడం జరిగిందన్నారు. అటవీ భూములు ఉన్న గ్రామాలలో సర్పంచ్ చైర్మన్ గ్రామ కమిటీలు వేసి తద్వారా పోడు రైతులు హక్కు పత్రాల కోసం దరఖాస్తు చేసుకోమనగా తౌరియా తండాలో పోడు భూమి పై ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవడం జరిగింది కానీ వాటిని పూర్తి పరిశీలన చేయకుండా సదరు బీట్ ఆఫీసర్ భూమిపైలేని, అనార్హుల దగ్గర దాదాపు 15వేల రూపాయలు ముడుపులు అందుకొని, అవినీతికి పాల్పడుతూ అర్హులకు అన్యాయం చేస్తున్నాడన్నారు. అర్హులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అవినీతికి పాల్పడిన బీట్ ఆఫీసర్ శ్రీధర్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర పున:విభజన చట్టంలో పొందుపరిచిన బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని విమర్శించారు. పునర్విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలపై కేంద్రంపై ఒత్తిడి తేని బండి సంజయ్ నేడు తెలంగాణలో మత విద్వేషాలు లేపేందుకు యాత్రలు చేయడం సిగ్గుచేటు అన్నారు. కేంద్రంలో మరోసారి మోడీ నాయకత్వంలోని బిజెపి సర్కార్ వస్తే దేశం వినాశానికి గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఉమ్మడి జిల్లా సమగ్ర అభివృద్ధికై సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, సహాయ కార్యదర్శి మంద భాస్కర్, గుండు సోమయ్య, మంజ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు డబుల్ బెడ్ రూమ్‌లు మంజూరు చేయాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనక రెడ్డి

నవతెలంగాణ-జనగామ



జనగామ పట్టణంలో ఆన్లైన్ ద్వారా ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశం బొట్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి మోకు కనకా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం రాకముందు టిఆర్ఎస్ మేనిఫెస్టోలో పెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం జనగామ పట్టణంలో ఏ ఒక్కరికి అందలేదని వారన్నారు. జనగామ పట్టణం రోజు రోజుకు విస్తరిస్తూ కుటుంబాలు పెరుగుతున్న పేదలు ఇంటి అద్దెలు వేల రూపాయలు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గ ఎమ్మెల్యే పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసే విషయంలో విఫలమయ్యారని వారన్నారు. పట్టణంలో ప్రభుత్వ స్థలాలు ఉన్న వాటిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చెయ్యకపోవడానికి ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని సంవత్సరాలు గడుస్తున్న స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, ప్రభుత్వ అధికారులు ఆ దరఖాస్తులను పరిశీలించకపోవడం వారి అసమర్ధ పాలనకు నిదర్శనం అని విమర్శించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని, లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఇండ్లులేని నిరుపేదలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్ సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పట్టణ కమిటీ సభ్యులు ఎండి.అజారుద్దీన్, బాల్నే వెంకటమల్లయ్య, కళ్యాణం లింగం, బొట్ల శ్రావణ్, పందిళ్ళ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



108 అంబులెన్స్ తనిఖీ

నవతెలంగాణ-బయ్యారం

108 అంబులెన్స్ ద్వారా గర్భిణీ స్త్రీలను జాగ్రత్తగా ఆసుపత్రిలో చేర్పించాలని ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివ కుమార్, ఫ్లీట్ కో ఆర్డినేటర్ మహేష్, మహబూబాబాబుద్ జిల్లా ఈఎంఈ వద్ది హరీష్ అన్నారు. బుధవారం మండలంలోని 108 అంబులెన్స్‌ను సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వాహనాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ప్రజలను జాగ్రత్తగా ఆసుపత్రిలో చేర్పించి, చికిత్స అందే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నరేష్, తదితరులు పాల్గొన్నారు.

సంతాప సభ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బయ్యారం

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నార్త్ ఈస్ట్ తెలంగాణ రీజినల్ కమిటీ సభ్యులు విక్రమ్ సంతాప బహిరంగ సభ ఈ నెల 11వ తారీఖున గూడూరు మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంది.ఈబహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం మండల పరిధిలోని కొత్తపేట గంధంపల్లిలో వాల్ పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు దబ్బ వెంకట నర్సు, నిరంజన్, పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు భారతమ్మ, ఐఎఫ్టియు నాయకులు పసనాది సత్యం, పందిపోటు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





ఫైనల్ ఎగ్జామ్‌కి అనుమతించాలి

సీపీఎం రంగశాయిపేట ఏరియా కమిటీ కార్యదర్శి : మాలోతు సాగర్

నవతెలంగాణ-మట్టేవాడ

రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ పోలీస్ బోర్డ్ నిరుద్యోగులను మభ్యపెట్టెల వ్యవహారిస్తుందని సిపిఐఎం రంగశాయి పేట ఏరియా కార్యదర్శి మాలోతు సాగర్ అన్నారు. పోలీస్ రిక్రూట్మెంట్లో క్వాలిఫై అయిన అభ్యర్థులకు ఎగ్జామ్ కి అనుమతించాలని కోరుతూ సిపిఐఎం రంగసాయిపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో నాయుడు పెట్రోల్ పంపు సమీపంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నీ ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధానాన్ని తెలంగాణ రాష్ట్ర పోలీస్ బోర్డ్ వ్యవహారిస్తుందని ఆరోపించారు. ఇంతకు ముందు 2015 నోటిఫికేషన్ 2018 నోటిఫికేషన్‌లో వున్న ఈవెంట్స్ ని కాదని కొత్తగ్గా ఈవెంట్స్ పెడుతూ అభ్యర్థుల ప్రాణాలతో చాలగాటం ఆడుతున్నారని, పురుషులకు 800 మీటర్స్ బదులు 1600 మీటర్స్, అమ్మాయిలకు 100 మీటర్స్ బదులు 800 పెడుతున్నారని, ఇదేగాక లాంగ్ జంప్ 3.8 బదులు 4 మీటర్స్ పెట్టి అందరిని అనార్హులుగా చేస్తున్నారని, ఏ రాష్ట్రంలో లేని ఈవెంట్స్ తెలంగాణ పోలీస్ బోర్డ్ పెట్టడం ఏంటని ప్రశ్నించారు. ఆర్మీ లో కూడా లేని విదంగా మన రాష్టం పోలీసులు వ్యవహారిస్తున్నారని ఎత్తు కొలతలలో డిజిటల్ పరికరాలు పెట్టి కూడా చాలా మంది అభ్యర్థులను డిస్క్వాలిఫై చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ పోలీస్ బోర్డ్ అధికారులు జోక్యం చేసుకొని రన్నింగ్ లో క్వాలిఫై అయిన అభ్యర్థులను వెంటనే మేయిన్స్ పరీక్షలకు అనుమతించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు నిరసనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రంగశాయిపేట ఏరియా కమిటీ సభ్యులు సాంబమూర్తి, గణేపాక ఓదెలు, సోషల్ మీడియా కార్యదర్శి గజ్జ చందు, ఉపాధ్యక్షులు సతీష్, కేవీపీస్ ఏరియా కార్యదర్శి ఉసిల్ల కుమార్, ఇమ్మడి శ్రీనివాస్, జన్ను భారత్, రామ సందీప్, కలకోటి శ్యామ్, కొత్తూరి అనిల్, కొత్తూరు రాజు ,బక్కి శివ, రవి, క్రాంతికుమార్, ఎండి అజ్జు, అతిక్ కోటి, తూర్పటి కవిత విజయ భ్లేసి ఉసిల్ల దీప అనీల్ రాజు రఘుపతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌హెచ్‌పీ ఖాళీలకు నోటిఫికేషన్

నవతెలంగాణ-మట్టేవాడ

తెలంగాణ కుటుంబ సంక్షేమ శాఖ, ఉత్తర్వుల మేరకు కమిషనర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నేషనల్ హెల్త్ మిషన్ ప్రోగ్రాం క్రింద ఖాళీగా ఉన్న (18) ఎంఎల్‌హెచ్‌పీ(మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్) కాంట్రాక్ట్ పద్దతిలో పోస్టుల భర్తీ కొరకై దరఖాస్తులు ఆహ్వానిస్తూ హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం బుధవారం నోటిఫికేషన్ జారీ చేసింది. పై పోస్టులకు అర్హులైన అభ్యర్థులు ఈనెల 4 వ తేదీ నుండి 7వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు సమర్పించవలసిందిగా కోరారు . పై ఉద్యోగాల భర్తీ కోసం అర్హతగా ఎంబీబీఎస్, బిఏఎమ్మెస్, బిఎస్సీ నర్సింగ్, జిఎన్ఎమ్,కమ్యూనిటీ హెల్త్ బ్రిడ్జ్ కోర్సు చదివిన వారు దరఖాస్తు చేసుకోవాలని. మొదటి ప్రాదాన్యత ఎంబీబీఎస్ వైద్యులకు తరువాత బీఏఎంఎస్ చదివిన వారికి, చివరి ప్రాదాన్యత బీఎస్సీఈ నర్సింగ్, జీఎన్ఎం, కమ్యూనిటీ హెల్త్ బ్రిడ్జ్ కోర్సు చదివిన వారికి ఇవ్వబడునని నోటిఫికేషన్ ద్వారా తెలియజేశారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థి దరఖాస్తు, సంబంధిత సర్టిఫికేట్ల జిరాక్స్ కాపీలను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం, హనుమకొండ జిల్లాలో ఈ నెల 7 సాయంత్రం 5:00 గంటల లోపు అంద చేయగలరని కోరడమైనది. నిర్దేశిత దరఖాస్తు ఫారం ను వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకొని సమర్పించవలెను. లేనిచో అట్టి దరఖాస్తులను తిరస్కరించబడునని పేర్కొన్నారు.

వెంకన్న సంతాప సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-గార్ల

ఆదివాసి ముద్దుబిడ్డ అలుపెరుగని ప్రతిఘటన యోధుడు న్యూడెమోక్రసి జిల్లా నాయకులు పెనక వెంకన్న విగ్రహ అవిష్కరణ సంతాప సభ ఈ నెల 11న గూడూరు మండల కేంద్రంలో జరిగే సభను జయప్రదం చేయాలని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జి సక్రు కోరారు.మండలంలోని బాలాజీ తండా, నగరం,శేరిపురం, అంకన్నగూడెం తదితర గ్రామాలలో గోడ పత్రికల తో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకన్న అలియాస్ విక్రమ్ తాను నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు విప్లవ ఉద్యమంలో భూమికోసం,భుక్తి కోసం,ప్రజలకు అండగా గత 25 సంవత్సరాల నుండి ఎన్నో నిర్బంధాలను రాజ్య హింసను ఎదుర్కొని ప్రతిఘటన ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. ప్రధానంగా పోడు భూముల హక్కుల కోసం, కూలిరేట్ల పెరుగుదల కోసం అహర్నిశలు శ్రమించిన వెంకన్న సంతాప బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రత్నం, రమేష్, రవి, లౌక్య హనుమంతు, మంగయ్య,రాజయ్య,సూరయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బీ.ఎన్ రెడ్డి శత జయంతి ఘనం నిర్వహించాలి



లినవతెలంగాణ-కేసముద్రం రూరల్

వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు మాజీ పార్లమెంటు సభ్యులు అమరజీవి భీమిరెడ్డి నరసింహారెడ్డి శత జయంతి వార్షికోత్సవాల సందర్భంగా కేసముద్రం మండల కేంద్రంలో ఎంసిపిఐయు ఆధ్వర్యంలో క్రొవత్తుల ప్రదర్శన బుధవారం నిర్వహించారు. అమరజీవి కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి శతాజయంతి ఉత్సవాల సందర్భంగా జనవరి 9న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం ఏడు గంటలకు జరిగే సభను విజయవంతం చేయాలని మండల కేంద్రంలో క్యాండిల్స్ ర్యాలీ చేయడం జరిగింది. కార్యక్రమంలో ఎంసిపిఐయు మహబూబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో కరివిరాల కొత్తగూడెం గ్రామంలో భూస్వామ్య కుటుంబంలో జన్మించిన బి.ఎన్.రెడ్డి చిన్నప్పటినుండి కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆకర్షితులై నైజాం సర్కారు ఆగడాలకు వ్యతిరేకంగా సాగిన మహత్తర పోరాటంలో పాల్గొని పేద ప్రజలకు లక్షలాది ఎకరాల భూములను పంచి పేద ప్రజల హక్కుల కోసం పోరాడిన మహానీయుడని వారి పోరాట స్ఫూర్తి నేటి యువతరానికి ఎంతో ఆదర్శనీయమైనదని వారిపోరాట స్ఫూర్తితో బిజెపి, టీఆర్ఎస్ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలు చేపట్టాలని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. కామ్రేడు భీమ్ రెడ్డి నరసింహారెడ్డి పుట్టి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎంసీపీఐయు పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో కామ్రేడ్ బి.ఎన్ శత జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, ఆయన ఆశయాలను కొనసాగించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపు ఇవ్వడం జరిగింది.జనవరి 9న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే వార్షి కోత్సవ సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యు జిల్లా నాయకులు, ఏఐసిటియు నాయకులు కార్మికులు కామ్రేడ్స్ ఎస్ కే సలీం, జాటోత్ బిచ్చ నాయక్, వెన్ను ఎల్లయ్య, వేల్పుల వెంకన్న, రత్నం, సురేష్, కత్తుల సందీప్, వలసని మురళి, దెయ్యాల కుమార్, కాలేరు లెనిన్, భయ్యా కుమార్, కొత్త కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆట క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కొత్తగూడ

ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ టిఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఐటిడిఏ డీడీ మంకిడి ఎర్రయ్య చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ఆట రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సువర్ణపాక పాపారావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మూతి బద్రి, జిల్లా అధ్యక్షులు పెనుక ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంట సూర్యనారాయణ, వెంకన్న, రవీందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





పుట్టినరోజు వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే శంకర్ నాయక్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండల పరిషత్ వైస్ చైర్మన్ రావుల నీత్య నవీన్‌రెడ్డిల కుమారుడు అభయ్ రెడ్డి పుట్టినరోజు వేడుకకు మహబూబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, శ్రీమతి సీతామాలక్ష్మి అభయ్ రెడ్డిని ఆశీర్వదించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి కేసముద్రం మండల ఎంపీపీ ఓలం చంద్రమోహన్, సింగిల్ విండో సహకార సంఘం ధన్నసరి చైర్మన్ మర్రి రంగారావు, కేసముద్రం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మహమ్మద్ నజీర్ అహ్మద్, ముదిరాజ్ రాష్ట్ర మహాసభ కార్యదర్శి నీలం దుర్గేష్, బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు సట్ల వెంకన్న, కముటం శీను, ఆగే వెంకన్న, స్థానిక ఎంపీటీసీలు వార్డ్ మెంబర్లు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాలనీకి సావిత్రిబాయి పూలేనగర్‌గా నామకరణం

జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని వెలికట్ట గ్రామపంచాయతీలోని కొత్త కాలనీ, పాత కాలనీల గుండా బొడ్రాయికి వెళ్ళే మార్గానికి సావిత్రిబాయి పూలేనగర్‌గా నామకరణం చేస్తూ గ్రామపంచాయతీ తీర్మానం చేసి బోర్డు ఏర్పాటు చేశారు.బుధవారం జడ్పీ ఫ్లోర్ లీడర్, తొర్రూరు జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ స్థానిక సర్పంచ్ పోసాని పుష్పలీల సంతోష్‌తో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి బోర్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే పేరు మీద ఒక వీధి పేరు ఏర్పాటు చేయడం గర్వకారణంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దీకొండ యాకన్న, వార్డు సభ్యులు బందు శంకర్, బందు రవి, బందు శ్రావణి, నాయకులు బత్తుల యాకయ్య అనపురం వెంకన్న, బందు నారాయణ,బందు వెంకన్న, బందు శ్రీనివాస్, పోసాని రాములు, వడ్లకొండ యాకేష్, కన్న బందు, దీకొండ సురేష్, శ్రీనివాస్, హరీష్, సంజీవ, మధు, వంశీ, సురేష్, కారొబార్ రమేష్ చందర్, గుంశావలి తదితరులు పాల్గొన్నారు.

సత్తా చాటిన శ్రీ నలంద విద్యార్థులు



నవతెలంగాణ-తొర్రూరు

ఇటీవల జరిగిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ (ఐఎన్టిఎస్ఓ) పరీక్షలో పట్టణంలోని శ్రీ నలంద పాఠశాల విద్యార్థులు మరోసారి సత్తా చాటి దుందుభి మ్రోగించారని పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ తెలిపారు. బుధవారం స్థానిక పాఠశాలలో విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరీక్షలో 60 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందులో 38 మంది విద్యార్థులు 2వ లెవల్ కు ఎంపిక అయ్యారని తెలిపారు. ఇటువంటి పరీక్షలు ఈ పాఠశాల స్థాయి నుండి రాయడం ద్వారా వారి యొక్క ప్రతిభను వెలికి తీయడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ ఫలితాలు సంస్థ యాజమాన్యానికి, ఉపాధ్యాయ బృందానికి, తల్లిదండ్రులకు ఎంతో గర్వకారణం అని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ నలంద పాఠశాల డివిజన్ జనరల్ మేనేజర్ చేతన్, రీజనల్ ఇన్చార్జి రాంకీ,జోనల్ అకాడమీ కోఆర్డినేటర్ మహేష్, అకాడమీ డీన్ యాకన్న, ప్రైమరీ ఇన్చార్జి అశ్విని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కీడా సామాగ్రిని అందజేసిన శ్రేయోభిలాషి ట్రస్ట్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండలంలోని ఇనుగుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శ్రేయోభిలాషి ట్రస్ట్ వ్యవస్థాపక ఛైర్మన్ విష్ణు జగతి క్రీడా సామాగ్రిని అందజేశారు. బుధవారం అదే గ్రామానికి చెందిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చేతుల మీదుగా ట్రస్ట్ ఇనుగుర్తి మండల సమన్వయకర్త వద్దిరాజు పెద్ద వెంకన్నకు అందజేశారు.శ్రేయోభిలాషి ట్రస్ట్ ఇనుగుర్తి మండలాన్ని దత్తత తీసుకోవడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకునేందుకు గాను ఈ సామాగ్రిని అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సమన్వయకర్తలు దోసపాటి గోపాల్,వద్దిరాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకుప్రత్యేక తరగతులు

నవతెలంగాణ-మరిపెడ



జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ పదవ తరగతి విద్యార్థులకు వినూత్న రీతిలో అతిథి తరగతులు నిర్వహిస్తున్నారు. భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకురాలు మల్లారపు గౌరమ్మ విద్యుత్ అయస్కాంతత్వం పై ప్రయోగాత్మక బోధన గా వించారు. ఈ పాఠ్యాంశంలో గల ఏసి డిసి జనరేటర్, విద్యుత్ మోటారు, ఫారడే విద్యుదయస్కాంత ప్రేరణ నియమము అనువర్తనాలు, లెంజ్ నియమము, అయస్కాంత బలరేఖలు, తదితర అంశాలను ప్రయోగాత్మకంగా ఆకట్టుకునే విధంగా సులభ రీతిలో విద్యార్థులకు బోధించారు.అనంతరం విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు అనంతరావు మాట్లాడుతూ ఇలాంటి అతిథి తరగతుల వల్ల విద్యార్థులు మరింత ప్రతిభావంతంగా తయారవుతారని మాకు ఈ అవకాశాన్ని కల్పించిన మరిపెడ ప్రభుత్వ జూనియర్ కళాశాల వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-పెద్దవంగర

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) ఆధ్వర్యంలో రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఎర్ర వెంకన్న, సీనియర్ నాయకులు గుర్రం శేఖర్ సంఘం నాయకులతో కలిసి స్థానిక కేజీబీవీ పాఠశాలలో బుధవారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ డైరీలో విలువైన విషయాలను పొందుపరిచారని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు.పెండింగ్ డీఏ, పీఆర్సీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోట జనార్ధన్, ప్రధాన కార్యదర్శి ధర్మారపు రమేష్, ఉపాధ్యక్షుడు చంద్రగిరి ప్రభాకర్, కోశాధికారి అలువాల అజయ్ కుమార్, రవికుమార్, రాయలు, కళ్యాణి, సైదమ్మ, శ్రీలత, శైలజ, శ్రీలత, సరిత, సంధ్య పాల్గొన్నారు.

ప్రజలు సుభిక్షంగా ఉండాలి

కన్నుల పండువగా ద్వితీయ వార్షికోత్సవం - ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే రెడ్యానాయక్, ఎంపీ కవిత





నవతెలంగాణ-మరిపెడ

రామ భక్త హనుమాన్‌కు జై అంటూ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బీచ్‌రాజ్‌పల్లి అభయాంజనేయ ఆలయ ప్రాంగణం అంతా మార్మోగింది. ఆలయ ద్వితియ వార్షికోత్సవాల్లో భాగంగా బుధవారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. తొలి రోజు అంకురార్పణతో ప్రారంభమైన ఉత్సవం అన్న వితరణతో ముగిసినట్లు ఆలయ ధర్మకర్త, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు తెలిపారు. వార్షికోత్సవంలో ప్రధానమైన చివరిరోజు తొలుత ఉదయం గుడిపూడి నవీన్ రావు దంపతులు స్వామి వారికి పట్టువస్త్రాలు సంప్రదాయబద్ధంగా తీసుకుని వచ్చారు. అభయాంజనేయ స్వామికి వేద పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు విశేష అభిషేకాలు, పుష్పాలంకరణ, పూర్ణాహుతి, మంత్రపుష్పం, నీరాజనం కార్యక్రమాలు సమర్పించారు. అనంతరం డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, ఎంపీ మాలోత్ కవిత, డోర్నకల్ యువ నేత డీఎస్ రవిచంద్ర హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కొత్త ఏడాది అంతా సుభిక్షంగా ఉండాలని, అంతా సక్రమంగా జరగాలని భగవంతుడిని కోరినట్లు తెలిపారు. అనంతరం సుమారు 3000మందికిపైగా మహాన్నసంతర్పణ చేశారు.

ఈ కార్యక్రమంలో పాకాల రఘురాం శర్మ, చిట్టా శ్రీకాంత్ శర్మ గట్టిట శ్రవణ్ శర్మ, ద్రోణ హనుమత్ శాస్త్రి, అజయ్, శేఖర్, కౌశిక్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించగా, క్లాస్ వన్ కాంట్రాక్టర్ రామడుగు అచ్యుత రావు, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మెన్ కుడితి మహేందర్ రెడ్డి, భారాస మండల అధ్యక్షుడు రామసహాయం సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ గుగులోత్ వెంకన్న, ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, బీచ్‌రాజ్‌పల్లి సర్పంచ్ కృష్ణ, భారాస నాయకులు, కార్యకర్తలు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



మహాసభలను జయప్రదం చేయాలి : ఐద్వా

నవతెలంగాణ-గార్ల

ఈ నెల 6 నుండి 9 తేదీ వరకు కేరళలో జరిగే ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా మండల అధ్యక్ష, కార్యదర్శులు మల్లెల నాగమణి, అలవాల సత్యవతిలు కోరారు. కేరళలో జరిగే జరిగే ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక మంగపతిరావు భవనంలో బుధవారం బెలూన్‌లు ఎగుర వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల హక్కుల పరిరక్షణ కోసం దేశంలో, రాష్ట్రంలో అనేక చట్టాలు ఉన్న వాటిని పటిష్ఠంగా అమలు చేయకపోవడం వలన మహిళలు, చిన్నారుల పై అనేక అత్యాచారాలు, హత్య లు పెరిగిపోతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. రానున్న మూడు సంవత్సరాల కాలంలో మహిళల హక్కుల పరిరక్షణకు చేయవలసిన ఉద్యమాలను రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు టి.రమా, సిహెచ్.మౌనిక, కె.శోభ, సుజాత, పద్మ, లక్ష్మీ, ఉమా, అలివేలు, కల్పన తదితరులు పాల్గొన్నారు.



ప్రశ్నించే గొంతుక 'నవతెలంగాణ'

వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అరూరి రమేష్

నవతెలంగాణ-వర్ధన్నపేట

నిరంతరం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ప్రజా సమస్యలపై ప్రచురితమయ్యే వార్తలను ప్రచురించే దినపత్రిక, ప్రశ్నించే గొంతుక నవతెలంగాణ దినపత్రిక అని వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. బుధవారం అయినవోలు మల్లికార్జున స్వామి దేవాలయంలో నవతెలంగాణ క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. పత్రికలో ఉన్నది ఉన్నట్టుగా నికచ్చితంగా వార్తలు రాసే ఏకైక పత్రిక నవ తెలంగాణ దినపత్రిక అని కొనియాడారు. ప్రతి నిత్యం ప్రజా సమస్యలపై ప్రజల సమస్యలు వెలికితీసే దినపత్రిక అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మర్నేని మధుమతి రవీందర్ రావు, సర్పంచ్ కుమార స్వామి, ఎంపీటీసీ కల్పన మధుకర్, మండల సమన్వయ సమితి అధ్యక్షుడు జైపాల్, దేవస్థానం మాజీ చైర్మన్ సమయ్యా గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ రెడ్డి, మండల పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమురయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు సురేష్,మహిళా సెల్ అధ్యక్షురాలు కోమల,వర్ధన్నపేట, పర్వతగిరి, రాయపర్తి పాత్రికేయులు గాయాల సుమన్, బోనాల సాంబయ్య, మాచర్ల పరమేశ్వర్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

పీడీఎస్‌యూ జిల్లా నాయకులు భూక్య సతీష్

నవతెలంగాణ-డోర్నకల్

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని పీడీఎస్‌యూ మహబూబాబాద్ జిల్లా నాయకులు భుక్య సతీష్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోర్నకల్ మండల కేంద్రంలోని పాఠశాలల్లో కళాశాలలో ఫర్నిచర్ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని, డిమాండ్ చేశారు.మంచినీరు అందించాలని, విద్యార్థుల సంఖ్యకు సరిపడ టాయిలెట్స్ సౌకర్యం కల్పించాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దశల వారి ఆందోళనకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు.



మైనార్టీ లోన్ కోసం లబ్దిదారుల బారులు

నవతెలంగాణ-వరంగల్

ఇటీవల ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతి కోసం ప్రభత్వం మైనార్టీ లోన్‌ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రకటన విడుదల చేసింది. దీంతో దరఖాస్తు చేయడానికి లబ్దిదారులు వరంగల్ మహ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో భారీ సంఖ్యలో వచ్చారు. కానీ బల్దియా అధికారులు మాత్రం ఇద్దరు ఉద్యోగులు మాత్రమే తీసుకోవడం కొంత జాప్యం కావడంతో దరఖాస్తుదారులు కొంత మేరకు ఇబ్బందులు పడినామని దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తంచేశారు. ఎట్టకేలకు సి1 సెక్షన్ సుపరిండెంట్ ఆనంద్ చొరవతో దరఖాస్తులను తీసుకొని త్వరిత గతిన దరఖాస్తు దారులకు రశీదులు ఇచ్చారు. దీంతో దరఖస్తుదారులు ఆనందం వ్యక్తం చేశారు.

అర్హులైన వారికి లోన్‌లు ఇవ్వాలి : మహమ్మద్ రబ్బానీ శివ నగర్

శివనగర్‌లో ఉంటూ ఎలక్ట్రీషయన్ పని చేస్తున్నాను. ఇద్దరు పిల్లలు ఉన్నారు. మైనార్టీలోన్ కోసం దరఖాస్తు చేసుకున్న అధికారులు పరిశీలించి అలోన్ మంజూరు చేయాలని కోరుతున్నారు.

యువతను ప్రోత్సహించేందుకు క్రీడలు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

యువతను ప్రోత్సహించేందుకు కడియం ఫౌండేషన్ సహకారంతో కడియం యువసేన ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న, నిర్వహణ కమిటీ సభ్యులు అన్నారు.మండలంలోని నమిలిగొండ గ్రామంలో క్రికెట్ టోర్నీ బుధవారం మల్లికుదుర్ల సర్పంచ్ రాజిరెడ్డి, ధర్మపురం సర్పంచ్ మునిగాల యాకోబు, కరుణాపురం సర్పంచ్ కలకొటి అనిల్, ధర్మసాగర్ మండల మాజీ ఎంపీపీ బొజ్జ రవీందర్ యాదవ్, క్యాతంపల్లి మాజీ సర్పంచ్ చాడ నరసింహ రెడ్డి , వేలేరు మాజీ సర్పంచ్ విజయపురి మల్లికార్జున్, ఏనుమాములమార్కెట్ కమిటీ మాజీ వైస్ చెర్మెన్ గుజ్జుల రాంగోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై టాసు వేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ముఖ్యంగా ప్రతీ ఏడాది కడియం ఫౌండేషన్ సహకారంతో నియోజక వర్గ పరిధిలో క్రికెట్, కబడ్డీ పోటీలు నిర్వహించి, క్రీడాకారుల ప్రతిభను వెలికితీసి గుర్తింపు అందిస్తున్నదని అన్నారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు అందిపుచ్చుకుని అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీల గట్టయ్య, బూర్ల శంకర్, బానోతు రాజేష్ నాయక్, గాదెపాక సుధాకర్ బాబు, అన్నెపు అశోక్, కోతి రాములు, ఎంపిటిసి రజాక్, దేవేందర్, నీరటి ప్రభాకర్, భూక్య రవి నాయక్, కడియం యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు ఎల్మకంటి నాగరాజు, ప్రవీణ్, యాట అశోక్ ,సంపత్ రాజ్, బూర్ల రాజు, అనీల్, డిజే రాజు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర మరువలేనిది

ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్



నవతెలంగాణ- మాట్టేవాడ

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయటలో ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమని, రాష్ట్రాన్ని దేశంలో అగ్రభాగమున నిలిపేందుకు ఉద్యోగులుతామవంతుగా బాధ్యతలు నిర్వహించడం అభినందనీయమని వరంగల్ తూర్పు శాసన సభ్యులు నన్నపునేని నరేందర్ అన్నారు.టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్‌కిషన్, కార్యదర్శి గాజే వేణుగోపాల్ ఆధ్వర్యంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు ఉద్యోగుల ఉంటారని, జిల్లా ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా మరింత కృషి చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షులు గజ్జల రామ కిషన్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విధంగా కృషి చేయాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజే వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం,ఉపాధ్యక్షులు జగదీశ్వర్ గద్దెల రాజ, సహాయ కార్యదర్శులు తోట చందర్‌రావ్, దుర్గారావు రామకృష్ణ సిటీ కార్యదర్శి మధుచంద్ర, నర్సంపేట కార్యదర్శి సత్యనారాయణ, నెక్కొండ అధ్యక్షులు శ్యామ్ సుందర్, ఇంటర్ ఎడ్యుకేషన్ ఫోరం అధ్యక్షులు మహ్మద్ రఫీ, కార్యదర్శి సందీప్, జిల్లా నాయకులు చిరంజీవి, గంగాధర్ ,మురళి రాజేంద్రప్రసాద్, వెంకన్న, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జన్ను ప్రసాద్, కార్యదర్శి సాంబయ్య, కోశాధికారి ఉదయ్. బిక్షపతి, మల్లేశం, అజయ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు శంకేష్ రాజేష్, ఆనంద్ శ్రీధర్, గణేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

రెంజర్ల రాజేష్‌ను కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

బాసర సరస్వతి మాతను వక్రీకరించి, అపహాస్యపరుస్తూ, అసభ్య పదజాలంతో మాట్లాడిన రేంజర్ల రాజేష్‌ను కఠినంగా శిక్షించాలని శ్రీగాయత్రి బ్రాహ్మణ సంఘం శిక్షించాలని మండలంలోని శివునిపల్లి అతిథి గృహం నుంచి బస్టాండ్ వరకు బుధవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతీయ రహదారి పై రాస్తారోకో చేశారు. ఆ సంఘం నాయకులు జోస్యం వినయ్ శర్మ, తాండ్ర శేఖర్ మాట్లాడుతూ హిందూ సమాజ మనోభావాల్ని దెబ్బతీసేలా మాట్లాడుతున్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో పెసరు సారయ్య, పార్శి రంగన్న, ఎం.కిషోర్, కొలిపాక సతీష్, రామేశ్వర చారి, మధు, సోమశేఖర్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.



పేద వర్గాల అభివృద్దే ఎంఎస్పీ ప్రధాన లక్ష్యం

తూర్పు కో-ఆర్డినేటర్ ఈర్ల కుమార్

నవతెలంగాణ-కాశిబుగ్గ

పేద వర్గాలను అన్ని విధాల అభివృద్ధి చేయడమే మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్‌పి) ప్రధాన లక్ష్యం అని ఆపార్టీ వరంగల్ తూర్పు కోఆర్డినేటర్ ఈర్ల కుమార్ మాదిగ అన్నారు. ఎంఎస్పి పదవ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కాశిబుగ్గ అంబేద్కర్ సెంటర్లో ఈర్ల కుమార్ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో తెలంగాణలో దొరల రాజ్యాన్ని కూల్చి బడుగు, బలహీన వర్గాల ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా కోఆర్డినేటర్ బిర్రు మహేందర్, ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్స్ జన్ను మధుకర్ ఎంఎస్పి నాయకులు గంగారపు మల్లన్న, బొట్ల శ్రీకాంత్, బిర్రు గోపాల్, గొల్లపల్లి నారాయణ, కవ్వంపల్లి దేవి ప్రసాద్, బొట్ల నీకొని, జూపాక అభిలాష్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-కొడకండ్ల

ఆపదలో ఉన్నవారికి సీఎం రిలీఫ్ ఫండ్ అప్పన్న హస్తం కల్పిస్తుందని స్థానిక సర్పంచ్ బేతోజు పద్మ బ్రహ్మాచారి అన్నారు. బుధవారం మండలంలోని ఏడునదుల గ్రామంలో ఎస్ బిక్షమ్మ 35000 బి రాజమ్మకు 45,500 కే రాఘవులుకు 22,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మిట్టపల్లి వీరస్వామి స్థానిక టిఆర్ఎస్ నాయకులు వెంకన్న సమ్మయ్య ఉప్పలయ్య బిక్షమయ్య యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-పాలకుర్తి

బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.బుధవారం మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, బమ్మెర గ్రామ అధ్యక్షుడు బత్తిని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో హనుమకొండలో గల ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్‌లో బిఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ లో చేరిన మాజీ వార్డు మెంబర్ దొంతరబోయిన చిన్న ఉప్పలయ్య, నీరటి అంజయ్య, దొంతర బోయిన చిన్న గట్టయ్య, సంపత్, అనిల్, ప్రశాంత్, చంద్ర శేఖర్, సైదులు, రాజులకు బీఆర్ఎస్ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ధార శారద శంకరయ్య, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, గ్రామ ఉప సర్పంచ్ శివరాత్రి సుధాకర్, టిఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు శివరాత్రి (కాజీపేట) సోమయ్య తదితరులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-రఘునాథపల్లి



జనగామ జిల్లా రఘునాథ్ పల్లి మండలం పతేషాపూర్ గ్రామానికి చెందిన గడ్డం యాదగిరి తండ్రి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాచమల్ల కొమురయ్య మృత దేహానికి పూలమాలవేసి వారి కుటుంబాన్ని పరామర్శించారు. పరామర్శించిన వారిలో మండల ప్రచార కార్యదర్శి సందుపట్ల సుధాకర్, గ్రామ అధ్యక్షులు చింతల బిక్షపతి, సాగ యాదగిరి, తూడి ఎల్లయ్య చింతల ఆదం, చింత శ్రీనివాస్, చెక్క బిక్షపతి ఉన్నారు.

మహాసభలకు జర్నలిస్టులు తరలి రావాలి

రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిఆర్.లెనిన్



నవతెలంగాణ-వరంగల్

ఈనెల 8న జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ పఠాన్ చెరువు జరుగనున్న మహాసభలకు జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలి రావాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు 143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.ఆర్ లెనిన్ అన్నారు. మహనగరపాలక సంస్థ అవారణలో అంబేద్కర్ విగ్రహం ఎదుట తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీడియా అకాడమీ చైర్మన్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ నేతత్వంలో జరిగే మహాసభలు, ప్లీనరీని విజయవంతమేద్యేయంగా వరంగల్ జర్నలిస్టులు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎన్ఎస్ రావు, తడక రాజనారాయణ, మస్కపురి సుధాకర్, సుభాష్, పోగాకుల అశోక్, మెండు రవీందర్, వరంగల్ తూర్పు జర్నలిస్టుల పరపతి సంఘం అధ్యక్షుడు కొరుకొప్పుల నరేందర్, బండి రవి, కమటం వేణుగోపాల్, తవుటు కామేశ్,వేషాల పూర్ణ చందర్,రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ ఆర్థిక సహాయం



నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో వాటర్ మెన్‌గా పని చేస్తున్న సున్నపోతు శ్రీనివాస్ ఐదు రోజుల క్రితం మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. స్థానిక సర్పంచ్ పసునూరి మధుసూదన్ పదివేల ఆర్థిక సహాయంతో పాటు ఒక క్వింటా బియ్యం ఉపసర్పంచ్ ఐదువేల రూపాయలు ఆర్థిక సాయంతో పాటు 50 కిలోల బియ్యం గ్రామపంచాయతీ సిబ్బంది 100, 500 ఆర్థిక సహాయాన్ని అందించి ఆ కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ పాలన

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని భారత రాష్ట్ర సమితి పార్టీ నియోజక వర్గ నాయకులు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య ఆదేశానుసారం మండల అధ్యక్షుడు రమేష్ నాయక్ అధ్యక్షతన బుధవారం మండలంలోని పల్లగుట్ట గ్రామంలో క్లస్టర్ ఇంచార్జీలు పార్టీ శ్రేణులకు, ప్రత్యేక సమావేశం నిర్వహించి, పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీకి, ప్రజలకు వారధులుగా ఉండి, కేసీఆర్ పాలనలో ప్రజలకు అందిస్తున్న రైతు బంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, నిరంతర విద్యుత్, దళిత బంధు, కేసీఆర్ కిట్టు, అమ్మ ఒడి, గొర్రెల, ఉచిత చేపపిల్లల పంపిణీ, కంటి వెలుగు, టిఎస్ఐపాస్, హరిత హారం,ఆధునిక విద్యా విధానాలు, మిషన్ భగీరథ, డబల్ బెడ్ రూము ఇండ్లవంటి, ప్రజా సంక్షేమ పథకాలు అమలు తీరు, అభివృద్ధి పనులు గూర్చి గ్రామస్థాయిలో ప్రతీ ఒక్కరికీ వివరించే బాధ్యత గ్రామ, గ్రామాన 200మందికి ఒక్కరిగా నియమించిన క్లస్టర్ ఇంచార్జీలపై ఉందన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొమ్మిశెట్టి సరితా బాల రాజు, దేవస్థాన చైర్మన్, పార్టీ కో ఆర్డినేటర్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆఫీస్ ఇంచార్జీ ఆకుల కుమార్, మండల ఇంఛార్జి పోలేపల్లి రంజిత్ రెడ్డి, కార్యదర్శి వేల్పుల గట్టేష్, ఏఎంసీ డైరెక్టర్లు రంగు హరీష్, రాజన్ బాబు, నాయకులు చేరాలు, ఆనందం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనకు ప్రజల ఆధరణ



నవతెలంగాణ-రఘునాథపల్లి

ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో అందరికీ అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూ ఆదర్శవంతమైన పాలనను సాగిస్తున్నారని భారత రాష్ట్ర సమితి రఘునాథపల్లి అధ్యక్ష కార్యదర్శులు వారాల రమేష్ యాదవ్, ముసిపట్ల విజయ్, జెడ్పీటీసీ సభ్యులు బొల్లం మణికంఠ అజయ్ అన్నారు. బుధవారం కంచన పెల్లి శివాజీనగర్, కోడూరు మల్లంపల్లి వివిధ గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టేషన్ గన్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య నాయకత్వంలో రాష్ట్రంలోనే అభివృద్ధిలో నాలుగవ స్థానంలో నిలిచిందని, ఆయనను మళ్ళీ గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికులుగా పని చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ఇన్చార్జులు టిఆర్ఎస్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జి తిప్పారపు రమ్య బాబురావు, నియోజకవర్గ కోఆర్డినేటర్ మట్టపల్లి సునీత రాజు, మండల మహిళా అధ్యక్షురాలు తిపారపు మమత, సోషల్ మీడియా శ్రీకాంత్ ఎంపిటిసిలు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పల్లాను కలిసిన బీఆర్ఎస్ నేతలు

నవతెలంగాణ-రఘునాథపల్లి

తెలంగాణ రాష్ట్ర రైతు సమన్వయ సమితి సభ్యులు ఎమ్మెల్సీ డాక్టర్ పల్ల రాజేశ్వర్ రెడ్డినీ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గొరిగే రవి, వెంకటేష్ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



శ్రీ రామలింగేశ్వర స్వామి గుడికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్నారం షరీఫ్‌లో శ్రీ రామలింగేశ్వరస్వామి గుడికి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దరంసోత్ దూల్య రూ.లు 21 వేల విలువగల పంపు సెట్టును బుధవారం విరాళంగా ఇచ్చారు. గుడి అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా తనవంతు సహకారం చేయడం జరిగిందని తెలిపారు. కాగా గుడిలో ఈనెల 22న ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



రాజకీయంలో సమూలమార్పుకై జనసేన పోరాటం

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

రాజకీయరంగంలో సమూలమార్పుకై పోరాటం చేస్తున్న జనసేన పార్టీని ప్రజలందరూ ఆదరించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ కో ఆర్డినేటర్ గాదె పథ్వి పిలుపు నిచ్చారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ కమ్యూనిటీహాల్‌లో జనసైనికులతో అయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రాజకీయ మార్పుకు సమయం వచ్చిందన్నారు. యువతను రాజకీయంగా అవకాశం కల్పించిన జనసేన పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ప్రజా సమస్యలపై జనసేన పోరాటం చేస్తుందని పేర్కొన్నారు.జనసైనికులు ప్రజల వెంట ఉండాలని సూచించారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారించేందుకు మన వంతు పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. అన్ని విధాలుగా బలం పెంచుకొని వచ్చే ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు మహమ్మద్ రజాక్, మునిగాల పవన్, విజయ్, ప్రవీణ్, ప్రశాంత్,అక్కినపల్లి సాయి,రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్యకు శుభాకాంక్షలు

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్యకు సంయుక్త కార్యదర్శిగా పదోన్నతి లభించడంతో ములుగు జిల్లా జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తున్నారని ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నారని కొనియాడారు. రామప్ప పరిరక్షణ కమిటీ కన్వీనర్ రామ్మోహన్రావు, కో కన్వీనర్ నల్లెల్ల రాజయ్య, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కత్తెరపల్లి భాస్కర్, అభివృద్ధి కమిటీ జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్, బీసీ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ముంజల కుమారస్వామి గౌడ్, ఎన్నిఆర్ది రాష్ట్ర నాయకులు పొన్నం సంతోష్ గౌడ్, ముసలయ్య ఆలయ ప్రచార కమిటీ కార్యదర్శి గుండె మీద వెంకటేశ్వర్లు, మల్లేష్ గౌడ్ జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామప్ప దేవాలయాన్ని కాపాడాలి

నవతెలంగాణ-ములుగు

సింగరేణి ఓపెన్ కాస్ట్ మైనింగ్ ముంపు నుండి రామప్ప దేవాలయాన్ని కాపాడాలని రామప్ప పరిరక్షణ కమిటీ బాధ్యులు, రామప్ప పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఆకినేని రామ్మోహన్ రావు, కో-కన్వీనర్ నల్లెల్ల రాజయ్య కోరారు. బుధవారం ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్యకు మెమోరాండం సమర్పించారు. కలెక్టర్ స్పందించి ఉన్నతాధికారులతో చర్చిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రామ్మోహన్ రావు మాట్లాడుతూ ప్రపంచ వారసత్వ సంపదలో భాగమైనా రామప్ప పరిరక్షణకు జిల్లా ఉన్నతాధికారులతో పాటు ఈ జిల్లా ఎమ్మెల్యే , ఎంపీలు ప్రధాన భూమిక పోషించాలని విజ్ఞప్తి చేశారు. నల్లెల్ల రాజయ్య మాట్లాడుతూ.. సింగరేణి కంపెనీ ఓపెన్ కాస్ట్ మైనింగ్ సర్వేలు చేపట్టటం మానుకోవాలని అన్నారు. ప్రపంచ ముఖ చిత్రంలో చేరిన ఈ రామప్ప ప్రాంతంలో ని అన్ని దేవాలయాలకు యాభై కిలో మీటర్ల మేర ఎలాంటి విధ్వంసక చర్యలకు పూనుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జేఏసీ చైర్మన్ ముంజాల బిక్షపతిగౌడ్, పొలిటికల్ జేఏసీ నాయకులు అన్నవరం రవికాంత్ ,కత్తెరపల్లి భాస్కర్,జాతీయ వికలాంగుల సంఘం రాష్ట్ర నాయకులు పొన్నం సంతోష్ గౌడ్, రేండ్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కార్డు రెన్యూవల్ ప్రోగ్రామ్

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో మంజునాధ ఆన్లైన్ సెంటర్‌లో బుధవారం సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో ఆధార్ కార్డు రెన్యూవల్ చేసే కార్యక్రమం చేపట్టారు. రూ.50 ఫీజుతో ఆధార్ కార్డు అప్డేట్ చేసుకోవచ్చని నిర్వాహకులు జాగరి అశోక్ తెలిపారు. ఓటర్ గుర్తింపు కార్డు గానీ, బ్యాంక్ పాస్ బుక్ గానీ, అడ్రస్ ప్రూఫ్ ఏదైనా ధ్రువీకరణ పత్రం, తగిన డాక్యుమెంట్స్ తో ఆన్లైన్ సెంటర్‌కు రావాల్సి ఉంటుందన్నారు. తప్పనిసరిగా ఆధార్ అప్డేట్ చేసుకోవాలని సర్పంచ్ శ్రీపతిబాపు తెలిపారు. 10 సంవత్సరాలు దాటితే ఆధార్ రెన్యూవల్ చేసుకోవాల్సిందేనని అన్నారు. ఆధార్‌తో వివరాలు సరిపోల్చకపోతే గెజిటెడ్ అధికారితో ధృవీకరణ పత్రంతో ఆధార్ అప్డేట్ చేసుకోవచ్చని అన్నారు. తాసిల్దార్ కార్యాలయంలో కూడా అప్లై చేసుకోవచ్చని సర్పంచ్ అన్నారు.

వన మైసమ్మ నిర్మాణానికి వేముల సాయం

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండలంలోని పెద్దాపురం గౌడ సంఘ వన మైసమ్మ నిర్మాణానికి బుధవారం బీఆర్ఏ జిల్లా నాయకులు వేముల నవీన్ రూ.41,116 ఆర్థిక సాయం అందించి మాట్లాడారు. గ్రామంలో ఎటువంటి కార్యక్రమానికైనా తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. జెడ్పిటిసి కక్కర్ల రాధిక రాజు, గౌడ కులసంఘం అధ్యక్షులు సాంబయ్య గౌడ్,బత్తిని జగన్ గౌడ్,గట్టు వేణు బాబు, శోభన్,సుధాకర్ మణికంఠ,డైరెక్టర్లు కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతలతో సమీక్ష

నవతెలంగాణ-మల్హర్‌రావు

కర్ణాటకలో 2023 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, కర్ణాటక ఇన్‌చార్జి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు కొప్పల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టికెట్ ఆశించిన కాంగ్రెస్ అభ్యర్థుల కసరత్తు కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ యుద్ధప్రాతిపాధికన పని చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది'

నవతెలంగాణ-గోవిందరావుపేట

వాసం కౌసల్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి ఆదుకుంటుందని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాం నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని మోట్లగూడెం గ్రామంలో కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన వాసం కౌసల్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. రూ.3వేలతోపాటు 50 కేజీల బియ్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కుర్సం కన్నయ్య, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, మాజీ మండల అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ గోపిదాసు ఏడుకొండలు, సర్పంచ్ సనప సమ్మయ్య, అలుగుబెల్లి కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

దుద్దుల వంశానికే చెందుతుంది: కాంగ్రెస్

నవతెలంగాణ-కాటారం

సావిత్రిబాయి పూలే, మహనీయుల చరిత్ర,మహిళల చైతన్యం అంటూ ఓట్ల ప్రచారం చేసుకోవడం పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకే చెల్లిందని కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య, డిసీసీ ఉపాధ్యక్షులు గద్దే సమ్మిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరి అన్నారు. బుధవారం మండలంలో వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ ప్రాంతానికి విద్యావ్యాప్తికై గ్రామ,గ్రామానికి పాఠశాలలు జూనియర్ కాలేజీలు,మోడల్ స్కూలు,కస్తూర్బా పాఠశాలలు, ఎస్సీ,ఎస్టీ ,బిసి,మైనారిటీ ఆశ్రమ పాఠశాలలు మంజూరు చేయించన ఘనత మాజీ స్పీకర్ శ్రీపాదరావు, మాజీ మంత్రి, ప్రస్తుతం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబుకే దక్కుతుందని తెలిపారు. దొర కేసీఆర్ కింద పనిచేస్తూ బహుజన వాదం,బ్రాహ్మణిజం అంటూ ఎలక్షన్ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. లాయర్ దంపతుల హత్యను సమర్థించిన పుట్ట మధుకర్ పై కేసు నమోదు చేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీలో సహాయ మంత్రి హోదాలో ఉండి ఈ ప్రాంతానికి రూపాయి నిధులు తేలేదని అన్నారు. ఈ ప్రాంతానికి మార్కెట్ కమిటీ చైర్మన్ లను పదవులను కాళేశ్వర టెంపుల్ చైర్మన్ పదవులను ఇవ్వకుండా, జడ్పీ నిధులను సైతం ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న కేసీఆర్‌ను ఎదిరించలేని జడ్పీ చైర్మన్లు ప్రతిపక్ష నేత శ్రీధర్ బాబును విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలు వాస్తవాలు గుర్తించి ప్రజానాయకుడు శ్రీధర్ బాబుకే పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు. ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు మహేశ్ రవీందర్ రావు, సర్పంచి అజ్మీర రఘురాం నాయక్, యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి విక్రమ్, బాంపల్లి రాజేందర్, ఐత రాజిరెడ్డి,గడవేన దేవేందర్, గట్టు సమ్మయ్య,రమేష్ ఉన్నారు.

వేధింపులకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ - శాయంపేట

వ్యాపార అభివృద్ధికి అప్పు ఇచ్చిన పకీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్ తిరిగి అప్పు చెల్లించాలని వేధింపులకు పాల్పడగా సురేష్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనకు కారకులైన చైర్మన్ శరత్ ను బుధవారం అరెస్టు చేసి రిమాండ్కు పంపినట్లు ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు తెలిపారు. శాయంపేట గ్రామానికి చెందిన పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్ హుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన భూతాల సురేష్‌కు ఐదు నెలల క్రితం రూ.20 లక్షలు అప్పు ఇచ్చినట్లు తెలిపారు. ఈ విషయంలో కుసుమ శరత్, అతని భార్య కుసుమ రమాదేవి ఇద్దరు భూతాల సురేష్‌ని, అతని భార్య భూతాల రాణిని డబ్బుల విషయంలో శారీరకంగా, మానసికంగా వేధించి ఇంటి డాక్యుమెంట్లు గుంజుకున్నారని, దీంతో సురేష్ మనోవేదనకు గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. బాధితుడి భార్య ఫిర్యాదు మేరకు కుసుమ శరత్, అతని భార్య రమాదేవిలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో విచారణ అనంతరం నిందితుడైన కుసుమ శరత్‌ని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్సై తెలిపారు.

చీపురుపల్లిలో తాగునీటి కటకట

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని రుద్రారం గ్రామపంచాయతీ పరిధి చీపురుపల్లి (నాయకపు వాడ)లో నెల రోజులుగా తాగునీటి కటకట నెలకొందని ఆదివాసీ గిరిజనులు వాపోతున్నారు. గతంలో వేసిన బోర్ బావి ఎత్తిపోగా, ఇటీవల జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో వేసిన బోర్ బావిలో నుంచి నీరు ఎర్రగా వస్తోందని, మిషన్ భగీరథ నీటికి మొదటి నుంచి మోక్షం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి సమస్యను తీర్చాలని చీపురుపల్లి, అప్పలవాడ, బడితేల వాడ ప్రజలు స్థానిక పాలకులకు, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదని గ్రామస్థులు చెపుతున్నారు. గొంతు తడుపుకోవడానికి విధిలేని పరిస్థితుల్లో ఎర్రటి మురుకినీరే దిక్కవుతుందని వాపోతున్నారు. పాలకులు ఎన్నికల సమయంలో ప్రగల్బాలు పలికిన వారు కనీసం తాగడానికి మంచినీటిని అందించడం లేదని మండిపడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు తాగునీటి సమస్యను తీర్చకుంటే మండల పరిషత్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నారు.



9న ఆదివాసీ అస్తిత్వ పోరాట గర్జన సభ : ఏఎన్ఎస్

నవతెలంగాణ-వెంకటాపురం

పాలకుల నిర్లక్ష్య ధోరణికి నిరసనగా మండల కేంద్రంలో జనవరి 9న ఆదివాసీ అస్తిత్వ పోరాట గర్జన సభ నిర్వహించ నున్నట్లు ఎన్ఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహామూర్తి బుధవారం తెలిపారు. ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో గత 15 రోజులుగా మండలంలోని ఆదివాసీ గూడాల్లో యాత్ర కొనసాగిందన్నారు. గిరిజన సమస్యలు ఆడిగితెలుసు కున్నామన్నారు. వారిసమస్యలు పరిష్కారం చేయడంలో పాలకులు వైఫల్యం చెందారు అని ఆరోపించారు. ఏజన్సీలో గిరిజన చట్టాలు అమలు జరగడం లేదన్నారు. ఏజన్సీ చట్టాలు అమలు చేయక పోవడంతో గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఈ సమావేశం ద్వారా గిరిజన చట్టాలపై ఆదివాసీల కు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ప్రభుత్వ చట్టాలు ,వాటి అమలు తీరు పై తెలియజేస్తామన్నారు. ఆదివాసీ అస్తిత్వ సభకు వేలాదిగా ఆదివాసీలు తరలి రావాలని పిలుపునిచ్చారు. అందరూ హక్కుల అమలు కోసం స్వచ్ఛందంగా తరలిరావాలని అన్నారు. కార్యక్రమం లో ఏఎన్ఎస్ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు వాసం నాగరాజు, మండల నాయకులు కుర్సం విజయ్, రాజేష్, భవాని, ఉప సర్పంచ్ ఇర్ప రవి తదితరులు పాల్గొన్నారు.



ఎంఎస్‌పీ10వ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఎంఎస్పీ 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం మండలంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పస్రా గ్రామంలో జిల్లా నాయకులు మడిపెల్లి శ్యాంబాబు అధ్యక్షతనని నిర్వహించగా జిల్లా ఇన్చార్జి ఇరుగుపైడి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం పైడి మాట్లాడుతూ.. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రకుల పేదల పక్షాన ఆవిర్భవించిన పార్టీ ఎంఎస్పీ అని అన్నారు. 10 సంవత్సరాల నుండి మహాజన నేత మందకృష్ణ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేసి పలు డిమాండ్లను సాధించిన ఘనత తమ పార్టీకి ఉందని అన్నారు. రానున్న రోజులలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రకుల పేదల వర్గాలు కలిసి రాజ్యాధికారం వైపు ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా కన్వీనర్ పుల్లూరు కరుణాకర్, ఎంఎస్ఎఫ్ ములుగు జిల్లా కన్వీనర్ వాసంపల్లి చైతన్య ఎర్ఆర్పిఎస్ పస్రా గ్రామ అధ్యక్షులు తోకల రాంబాబు, ఎంఎస్పి మండల నాయకులు అజ్మీరా సమ్మయ్య,బొచ్చు అరవింద్, విడుదొడ్డి కొమరయ్య, లాదర్ల సిద్దు,పారునందుల శ్రీనివాసు,మడిపల్లి వెంకటేశు, తదితరులు పాల్గొన్నారు.



పేదల పక్షాన నిలబడే ఏకైక పార్టీ బీఎస్పీ

వతెలంగాణ-చిట్యాల

ఎస్సీ, బీసీ మైనారిటీలపై జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కొనే ఏకైక పార్టీ బీఎస్పీ అని భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దూడపాక సుమన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు దూడపాక సుమన్ ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నుకున్నారు. భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి పొన్నం బిక్షపతిగౌడ్ జిల్లా అధ్యక్షుడు కొయ్యడ దామోదర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల అధ్యక్షుడిగా సరిగోమ్ముల రాజేందర్ మండల్ ఉపాధ్యక్షులుగా అంకేశ్వరపు మల్లేష్ ప్రధాన కార్యదర్శి రత్న విష్ణు ఆర్గనైజర్ సెక్టర్ సిద్ధంకి భాస్కర్ కోశాధికారి జోహార్ లాల్ నాయక్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. మండల కమిటీ నాయకులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అజయ్, కిషన్, మహేష్ కుమార్ పాల్గొన్నారు.



బీజేపీ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-ధర్మసాగర్

బిజెపి దళితులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ జాతీయ పోలిట్‌బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో మండల నిర్మాణ సదస్సు బొడ్డు శాంతి సాగర్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగ రిజర్వేషన్ ఫలాలు ఎస్సీ, ఎస్సీ ఉప కులాలకు అందించాలనే సంకల్పంతోనే మాదిగ దండోరా ఉద్యమం 28 ఏండ్లుగా రాజీలేని పోరాటం కొనసాగిస్తుందన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను వర్గీకరించాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలుతోనే విద్యా ఉద్యోగ రంగాల్లో మాదిగ, ఉప కులాలన్నింటికి న్యాయం జరిగి అభివృద్ధి చెందుతాయాన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ఆమోదించాలని డిమాండ్ చేసారు. బీజేపీ పెద్దలు 2014లో అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి నెరవేర్చకుండా మోసం చేసిందని గుర్తు చేశారు. బీజేపీ ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ఎదుర్కోవడానికి మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జనవరి 11న బెంగుళూరులో ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభ నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా నాయకులు గంగారపు శ్రీనివాస్ జిల్లా నాయకులు పొడి శెట్టి ప్రతాప్, నాయకులు నక్క సుమన్,చింత శ్రీనివాస్ గౌడ్, ఎండి చందు పాషా, గొడిశాల కుమార్ గౌడ్,పుట్ట ప్రశాంత్,వెల్దండి రమేష్,పొడిశెట్టి సురేందర్,కొట్టే కళ్యాణ్, బాబు, తదితరులు పాల్గొన్నారు.



నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి : సీపీఐ

నవతెలంగాణ- శాయంపేట

ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ప్రభుత్వ భూములలో ఇండ్ల స్థలాలు కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కె. బిక్షపతి ప్రభుత్వాన్ని చేశారు. మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ శివారు పరిధిలో సర్వేనెంబర్ 632, 633 ప్రభుత్వ భూమిలో సిపిఐ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల కోసం నిరుపేదలు గుడిసెలు వేసుకున్నారు. ముఖ్యఅతిథిగా సిపిఐ బిక్షపతి పాల్గొని మాట్లాడుతూ నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు హామీలు ఇవ్వడంతో, నిరుపేదలు వందల సంఖ్యలో మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకొని ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్, ఎమ్మెల్యే ల చుట్టూ తిరిగిన ఫలితం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి ఎనిమిదేళ్ళు పైబడినప్పటికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పై కాలయాపన చేస్తుండడంతో సిపిఐ భూ పోరాటాల్లో వేలాదిమంది నిరుపేదలు ఇళ్లస్థలాల కోసం ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుంటున్నట్లు తెలిపారు. నిరుపేదలకు ఇండ్ల స్థలాలు, ఇల్లు కట్టించేంతవరకు భూ పోరాటాలు చేస్తామని తెలిపారు. భూ కబ్జాదారులు ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని మండిపడ్డారు. పేదలకు స్థలాలు, ఇండ్లు కట్టించకపోతే గత పాలక పక్షాలను ఓడించిన చరిత్ర మరల పునరావృతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, నాయకులు క్రాంతి కుమార్, దేవయ్య, అశోక్, సుమన్, రవీందర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

దాతల కోసం ఎదురు చూపు...

నవతెలంగాణ -మహాముత్తారం

దాతల కోసం కండ్లు కాయలు కాసేలా ఓ నిరుపేద కుటుంబం ఎదురుచూస్తోంది. కుటుంబ సభ్యులు, మిత్రులు తెలిపిన వివరాల ప్రకారం... మహాముత్తారం మండలం దొబ్బలపాడ్ గ్రామానికి చెందిన బానోత్ సిల్వరాజ్ ఉన్నత చదువులు చదివి ఫారెస్ట్ డిపార్ట్మెంట్లో మూడు సంవత్సరాల క్రితం బేస్ క్యాంపులో చేరారు. ఇటీవల వృత్తిరీత్యా విధులు ముగించుకుని తిరుగు ప్రయాణంలో మార్గమధ్యంలో రోడ్డు ప్రమాదం జరిగింది. తోటి వారు గమనించి కాటారంలో ప్రథమ చికిత్స చేశారు. అనంతరం కరీంనగర్ సాయి క్రిష్ణ మల్టీస్పెషాలిటీ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నాడు. వెన్నెముక దెబ్బతినడంతోపాటు తలలో బ్లడ్ క్లాట్ అయిందని వైద్యులు చెప్పారు. దీంతో ఖర్చుల కోసం డబ్బులేక కుటుంబ సభ్యులు దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఆదుకోవాలనుకునే వారు 9618346865లో సంప్రదించాలని వేడుకుంటున్నారు.





మన బస్తీ మన బడి పాఠశాలలకు వరం

ఛీప్ విప్ దాస్యం వినయ్

నవతెలంగాణ-సుబేదారి

మన బస్తీ మన బడి ప్రభుత్వ పాఠశాలలకు వరం అని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. మన బస్తీ మన బడి కార్యక్రమంలో భాగంగా శాయం పేట్ జాగీర్ పాఠశాల ఎంపికయిందన్నారు. బుధవారం 19లక్షల పనులకు చీఫ్ విప్ శంకు స్థాపన చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాల దత్తత తీసుకున్న పాఠశాల అని అన్నారు. అభివృద్ధి పథంలో పాఠశాలను మరింతి ముందు ఉంచుతామని అన్నారు. డీఈఓ అబ్దుల్ హై, స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు,మాజీ కార్పొరేటర్ శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.




మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

సర్పంచ్ సుమలతవిజయ్‌కుమార్

నవతెలంగాణ-హసన్‌పర్తి

మహిళలు పురుషులకు దీటుగా అన్ని రంగాలలో రాణించాలని సర్పంచ్ సుమలతవిజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని మడిపల్లిలో సంక్రాతి వేడుకలను పురస్కరించుకొని మహిళా సంఘాలకు ముగ్గుల పోటీలను బుధవారం నిర్వహించారు. మహిళల చైతన్యంతోనే సమాజపురోభివృద్ధి సాధ్యమన్నారు. ప్రతి ఇంట్లో ఒక మహిళ విద్యా వంతురాలైనప్పుడే ఆ కుటుంబంతో పాటు సమాజం సంపూర్ణ అక్షరాస్యత సాధించవచ్చన్నారు. పంచాయతీ కార్యదర్శి శివశంకర్, ఐకేపీ సీసీ దాసరి అరుణ, మహిళా సంఘాల ప్రతినిధులు శ్రీదేవి, విజయ పాల్గొన్నారు.



అక్షర యోధులుగా తీర్చిదిద్దాలి : జడ్పీటీసీ

నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను అక్షరయోధులుగా తీర్చిదిద్దాలని జడ్పీటీసీ రేణికుంట్ల సునితప్రసాద్ కోరారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల టీఎల్ఎం కృత్య మేళను స్థానిక జడ్పీఎస్ఎస్ బాలికల పాఠశాలలో బుధవారం నిర్వహించారు. కార్పోరేటర్ గురుమూర్తి శివ కుమార్, ఎంపీడీఓ రామకృష్ణ, క్వాలిటీ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, ఎంఈఓ రాంకిషన్ రాజుతో కలిసి జెడ్పీటీసీ మాట్లాడారు. ఉపాధ్యాయుల టీఎల్ఎంలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మండల నోడల్ అధికారి రాజిరెడ్డి, పీజీ హెచ్ఎంలు పద్మ, రమాదేవి, విజయలక్ష్మి, రంగనాథ్, వెంకన్న, శోభారాణి, ఎంఐఎంటీ అధికారి కుమార్, ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు..

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సుబేదారి

హైదరాబాద్‌లో బుధవారం తెలంగాణ సహకార శాఖ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు అధ్యక్షతన జరిగిన కో-ఆపరేటివ్ గెజిటెడ్ ఆఫీసర్స్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. వ్యవసాయ సహకార శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని, త్వరలో పదోన్నతులను చేపడతామని, సహకార శాఖను చైతన్యవంతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి నిరంజన్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనా రాయణ, హైదరాబాదు జిల్లా అధ్యక్షులు కృష్ణ యాదవ్ హైదరాబాద్ సిటీ అధ్యక్షులు, గండూరి వెంకట్ , సహకార శాఖ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, సహా అధ్యక్షుడు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి, నారాయణ పాల్గొన్నారు.



ఎస్టీయూ క్యాలెండర్, డైరీని ఆవిష్కరణ

నవతెలంగాణ-ములుగు

వెంకటాపూర్ మండల కేంద్రంలో ఎస్టియు వెంకటాపూర్ మండల శాఖ అధ్యక్షుడు లకావత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో ఎస్టియు క్యాలెండర్, డైరీ ని మండల పరిషత్ అధ్యక్షురాలు బుర్ర రజిత సమ్మయ్య, జెడ్పిటిసి గై రుద్రమ దేవి అశోక్ ,మండల విద్యా శాఖ అధికారి సామల శ్రీనివాస్,సెక్టోరియల్ అధికారి బద్దం సుదర్శన్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు ఏళ్ళ మధుసూదన్ బుధవారం ఆవిష్కరించారు. ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి ప్రభాకర్, నర్సాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుల, జిల్లా ఉపాధ్యక్షుడు బండారి జగదీశ్, జిల్లా కార్యదర్శి మహేష్, సర్పంచ్ అశోక్, మండల ప్రధాన కార్యదర్శి లవనిక, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-కన్నాయిగూడెం

స్థానిక ముప్పనపల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్టేట్ టీచర్స్ యూనియన్ -2023 డైరీ , క్యాలెండర్‌ను ఎంఈఓ లాకావత్ రాజేష్ కుమార్ ఆవిష్కరించారు. కన్నాయిగూడెం మండల అధ్యక్షురాలు సుమలత దేవి అధ్యక్షతన ఏర్పాటు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారాలత పాటు విద్యార్థుల విద్యా ప్రయోజనాల కోసం పాటుపడాలన్నారు. ప్రతి విద్యార్థి సర్వతోముఖావృద్ధికి కృషి చేయాలన్నారు. మండల అధ్యక్షురాలు సుమలత దేవి, కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు కొయ్యడ మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఇ.లావణ్య, సంఘ నాయకులు బానోత్ కోటి, రమాదేవి, వినోదా బాయి,రాణి, రాజేందర్, సురేష్, రమేష్ రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



టీయూటీఎఫ్ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

హానుమకొండ టీయూటీఎఫ్ జిల్లా శాఖ డైరీ స్టికర్ క్యాలెండర్ వాల్ క్యాలెండర్‌ను బుధవారం హనుమకొండ డీఈఓ మహమ్మద్ అబ్దుల్ హై ఆవిష్కరించారు. పదవ తరగతి పరీక్షలలో హనుమకొండ జిల్లా ను ప్రథమ స్థానంలో ఉంచాలని, ఆ బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నూతన కంటి బాబు, హనుమకొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దామెర బిక్షపతి, కందగట్ల సురేష్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు మధుసూదన్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు విజయపాలరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గుంశావాలి, జిల్లా మండల బాధ్యులు పాల్గొన్నారు.



పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -తాద్వాయి

మండలం లోని ఇందిరానగర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పీఆర్‌టీయూ నూతన క్యాలెండర్‌ను మండల అధ్యక్షులు కొర్నిబెల్లి నారాయణరావు అధ్యక్షతన, ఎంఈఓ యాప సాంబయ్య ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. పిఆర్టీయూ స్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు పాయం మానేశ్వర్‌రావు హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో అతిపెద్ద సంఘం పిఆర్టీయు అనాక్నరు. 75 వేల మంది సభ్యత్వం ఉన్న ఉపాధ్యాయ సంఘమని, ఉపాధ్యాయుల సమస్యలను కూడా పరిష్కరించే సంఘం తమదేనని అన్నారు. పదవ తరగతి ప్రత్యేక తరగతులను ఆదివారం సెలవు రోజున నిర్వహించకుండా వర్కింగ్ డే లో నిర్వహించే విధంగా కృషి చేస్తామన్నారు. 317 జీవో ద్వారా బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు తక్షణమే బదిలీలు జరిగేలా, పెండింగ్ డిఎపిఆర్సి బకాయిలు విడుదల అయ్యేలా చూస్తామన్నారు. 398 పై పనిచేసే ఉపాధ్యాయులకు 2 నేషనల్ ఇంక్రిమెంట్ సాంక్షన్ అయ్యేలా చేస్తామన్నారు. పాఠశాలలో స్కావెంజర్లను నియమించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





జడ్పీ చైర్మన్ పరామర్శ

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన పిన్ కేర్ ఫైనాన్స్ తెలంగాణ స్టేట్ జనరల్ మేనేజర్ చిరంజీవి అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని హనుమకొండ జెడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్, ఎంపీపీ మేకల స్వప్నా బుధవారం పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గొడిశాల సమ్మయ్య గౌడ్, సర్పంచ్ కుడితాడి అనిత రాజు, ఎంపీటీసీ బొంకూరి రజిత రవీందర్, సీనియర్ నాయకులు సాతూరి చంద్రమౌళి, సుకినే సుధాకర్‌రావు, ఎండి మదర్, రాజేందర్, మాజీ సర్పంచ్ రాజేశ్వరరావు, రమేష్, సతీష్, బ్యాంకు డైరెక్టర్ మన్నూర్తి సమ్మయ్య, బాబురావు, మాజీ ఎంపీటీసీ కొమురయ్య, పాల్గొన్నారు.

నాగూర్ల వెంకన్న పరామర్శ

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన పిన్ కేర్ ఫైనాన్స్ తెలంగాణ స్టేట్ జనరల్ మేనేజర్ చిరంజీవి మృతి చెందగా బుధవారం బాధిత వారి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర రుణ విమోచన సమితి చైర్మన్ నాగుర్ల వెంకన్న, పరామర్శించారు. ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జెండా రాజేష్, మండల, అధ్యక్షులు, స్థానిక సర్పంచ్ కుడితాడి అనిత రాజు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు బూర్గుల రామారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుఖినే సంతాజి, హనుమకొండ జిల్లా అధ్యక్షులుహింగే శివాజీ, ఉపాధ్యక్షులు సుకినే సుధాకర్ రావు, మాజీ సర్పంచ్ రాజేశ్వరరావు ఉన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - ఐనవోలు

మండల విద్యా వనరుల కేంద్రంలో యుటిఎఫ్ హనుమకొండ జిల్లా శాఖ రూపొందించిన వాల్ స్టిక్కర్ క్యాలెండర్లను ఎంఈఓ వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ ఐనవోలు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ హర్షుడు, పున్నేల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు మాధవి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సిఎస్ఆర్ మల్లిక్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సిహెచ్ లింగారావు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ రవీందర్, బి బ్రహ్మాచారి మండల ఉపాధ్యక్షులు పద్మలత, విజయ భాస్కర్ రెడ్డి, పరమేశ్వర్ బ్రహ్మాచారి, యుటిఎఫ్ బాధ్యులు పాల్గొన్నారు.



అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

బ్రెయిలీ లిపిని విస్తృత పరచాలి




నవతెలంగాణ-బచ్చన్నపేట

అంధులు, పాక్షిక దృష్టి లోపం కలిగినవారి హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాలు చేస్తామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పిఆర్డీ) బచ్చన్నపేట మండల కార్యదర్శి కొత్తపల్లి రమేష్ అన్నారు. బుధవారం రోజున బచ్చన్నపేట మండల కేంద్రం లోని ఎన్పిఆర్డీ మండల కార్యాలయంలో మండల కమిటీ సభ్యులు బైరగోని మహేష్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బ్రెయిలీ దినోత్సవాన్ని పురస్కరించుకొని లూయిస్ బ్రెయిలీ 214వ జయంతిని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి సంఘం బచ్చన్నపేట మండల కార్యదర్శి కొత్తపల్లి రమేష్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో కొత్తపల్లి రమేష్ మాట్లాడుతూ బ్రెయిలీ లిపి ఆరు చుక్కలను ఉపయోగించి అక్షరాలు మరియు అంకెలను స్పర్శ ద్వారా తెలుసుకోవడానికి దోహదం చేస్తుందన్నారు. బ్రెయిలీ లిపి అందుబాటులో ఉండడం ద్వారా అనేకమంది అంధులు ఉన్నత విద్యావంతులు అవుతున్నారని తెలిపారు. లూయిస్ బ్రెయిలీ 1809 జనవరి 4న పారిస్ దగ్గరలోని కవే అనే గ్రామంలో జన్మించినారని అన్నారు. బ్రెయిలీ తల్లిదండ్రులు గుబ్బ పు జీనుల తయారు పరిశ్రమలో పనిచేసేవారని, బ్రెయిలీ తన తండ్రి తోలుతో పని చేయడాన్ని చూసి అతన్ని అనుసరిస్తూ ఒకరోజు తన తండ్రి మాదిరిగా తోలుకు రంధ్రాలు చేయడానికి ప్రయత్నిస్తే ప్రమాదవశాత్తు అతని కంటికి ఇనుప ముక్క తగిలి గాయమైందన్నారు. కంటికి తగిలిన గాయం నుండి బయటపడేందుకు బ్రెయిలీ తల్లిదండ్రులు చేసిన ప్రయత్నాలన్నీ సఫలం కాలేదన్నారు. చివరకు రెండో కంటి చూపు కూడా కోల్పోయాడని అన్నారు. పారిస్లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది బ్లైండ్లో చేరి విప్లవాత్మకమైన బ్రెయిలీ లిపిని కనిపెట్టినాడని తెలిపారు. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 2018 సంవత్సరంలో జనవరి 4ను అంతర్జాతీయ బ్రెయిలీ దినోత్సవంగా జరపాలని నిర్ణయించిందని, 2019 నుండి ప్రపంచవ్యాప్తంగా లూయిస్ బ్రెయిలీ జన్మదినాన్ని అంతర్జాతీయ బ్రెయిలీ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. అంధులు వినియోగించుకునే విధంగా సామూహిక ప్రాంతాలన్నీ అవరోధ రహితంగా మార్చడంలో నిర్దేశించిన లక్ష్యాన్ని చేరడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయని విమర్శించారు. ప్రభుత్వ పాఠ్య పుస్తకాలు బ్రెయిలీ లిపిలో అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం స్ఫూర్తికి భిన్నంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం వైద్యుల ధృవీకరణ పత్రం ఉంటేనే సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ప్రకటించి, అంధులకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. అంతర్జాతీయ బ్రెయిలీ దినోత్సవం స్ఫూర్తితో అంధులు మరియు దృష్టి లోపం కలిగినవారి హక్కులకోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కామిడి సిద్దారెడ్డి, గోదల ఐలయ్య, జీ.సిద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్లో బ్రెయిలీ జన్మదిన వేడుకలు

జనగామ కలెక్టరేట్ : లూయి బ్రెయిలీ 114వ జన్మదిన వేడుకలు బుధవారం జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా సంక్షేమ శాఖ, అంధ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుమోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అందులలో కంటి చూపు లేకపోయినా మనోనేత్రం ద్వారా ప్రపంచాన్ని అర్థం చేసుకోగలుగుతారని, వారికి సరైన అవకాశాలు కల్పించినప్పుడు ఉన్నత శిఖరాలను కూడా అధిరోహిస్తారని, అంతేకాకుండా ఒలంపిక్స్ లో కూడా పాల్గొని విజేతలుగా నిలిచిన వారు ఉన్నారని, అంధుల డిమాండ్స్ నెరవేరుస్తామని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లా డుతూ లూయిస్ బ్రెయిలీ చిన్నతనం నుండి కంటి చూపు కోల్పోయి అతడు చాలా కష్టాలు పడ్డాడని, కళ్ళు చూపు లేదని మనోధైర్యం కోల్పోకుండా అంధు లలో ప్రతి ఒక్కరికి విద్యను అభ్యసించడానికి బ్రెయిలీ లిపిని రూపకల్పనకు పునాది వేశారని చెప్పారు. ఈ లిపిని అధికారిగా లిపిగా గుర్తించి విద్యను అభ్యసిస్తున్నారు. జిల్లా సివిల్ సప్లై అధికారి రోజా రాణి మాట్లాడుతూ లూయి బ్రెయిలీ చదువులలో చాలా ఉన్నత వ్యక్తిగా ఎదిగారని, ప్రతి డిపార్ట్మెంట్లో అంధ ఉద్యోగులు ఉన్నారని, వారిని కించపరచకుండా ప్రతి ఒక్కరు గౌరవంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారి హర్షవర్ధన్, తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ స్టేట్ జాయింట్ సెక్రెటరీ యాదవ రెడ్డి, తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు అనుముల కుమార్, వెంకటయ్య, కోశాధికారి గీత, ఉద్యోగి కళ్యాణి, ఏసీ డిపో విజయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ సంపత్, ఎఫ్ఆర్ఓ గీత, సదానందం, సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

జనగామ : బ్రెయిలీ లిపిని మరింత విస్తృత పరచాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పిఆర్డీ) రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ల గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజున జనగామ పట్టణంలోని జిల్లా ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పాముకుంట్ల చందు ఆధ్వర్యంలో అంతర్జాతీయ బ్రెయిలీ దినోత్సవాన్ని పురస్కరించుకొని లూయిస్ బ్రెయిలీ 214వ జయంతిని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ల గణేష్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ల గణేష్ మాట్లాడుతూ అంధులు, పాక్షిక దృష్టి లోపం సమాజంలో అన్ని రంగాల్లో నిలదొక్కుకునేందుకు అందరికీ సమాన అవకాశాలు పొందేందుకు, విద్య, ఉపాధి, భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, చదువుకోవడానికి బ్రెయిలీ లిపి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాలోతు రాజ్ కుమార్, పట్టణ నాయకులు రావుల శ్రీనివాస్, సత్తయ్య, ఎం.డి.అన్వర్, వీరాస్వామి పాల్గొన్నారు.



తండ్రిని చంపిన కొడుకు అరెస్ట్

నవతెలంగాణ-పాలకుర్తి

భూ సమస్యతోపాటు సాగునీటి వాటా కోసం తండ్రిని చంపిన కొడుకును బుధవారం పాలకుర్తి పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు అనంతరం సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్ధన్నపేట ఏసిపి సుందరగిరి శ్రీనివాసరావు, సిఐ దేవనపల్లి విశ్వేశ్వర్‌లు మాట్లాడుతూ మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన చిడిమిండ్ల నర్సిరెడ్డికి రాజు, రమేష్ తో పాటు ఒక కుమార్తె ఉందని తెలిపారు. నర్సిరెడ్డి సంపాదించిన ఏడున్నర ఎకరాల సొంత సాగు భూమిలో ఇద్దరు కుమారులకు మూడు ఎకరాల చొప్పున ఆరు ఎకరాలు పంపకాలు చేశాడని, ఎకరం 20 గుంటల భూమి తన వాటాగా కేటాయించుకున్నాడని తెలిపారు. బతుకుదెరువు కోసం హైదరాబాదులో ఉంటున్న నర్సిరెడ్డి పెద్ద కుమారుడు రాజు కరోనా కారణంగా గ్రామానికి చేరుకుని జల్సాలకు అలవాటు పడ్డాడని తెలిపారు. భూముల పంపకాలతో పాటు నీటి వాటాలో అన్యాయం జరిగిందని రాజు తన తమ్ముడు రమేష్‌తో నిత్యం గొడవలకు పాల్పడే వాడని తెలిపారు. నర్సిరెడ్డిని చంపితేనే భూ సమస్యతో పాటు నీటి వాటా పరిష్కారమవుతుందని రాజు కక్ష పెంచుకున్నాడని తెలిపారు. నర్సిరెడ్డి మొక్కజొన్న చేనుకు నీళ్లు కట్టుచుండగా 2022 డిసెంబర్ 28న పొలం వద్దే నర్సిరెడ్డి తో రాజు గొడవపడ్డాడని తెలిపారు. ఒంటరిగా వ్యవసాయ పనులు చేస్తున్న నర్సిరెడ్డిని రాజు బురదలో పడేసి పిడిగుద్దులు గుద్దాడని, ముఖంపై రక్తం వచ్చేలా కొట్టి, గొంతు నులిమి చంపాడని తెలిపారు. తండ్రి నర్సిరెడ్డి చనిపోయాడన్న విషయాన్ని ధృవీకరించుకున్న రాజు ఎవరికంటా పడకుండా అక్కడి నుండి పారిపోయాడని, గ్రామంలో కిరాయికి ఉంటున్న ఇంటికి వెళ్లి దుస్తులకు అంటిన బురద, రక్తపు మరకలు కనబడకుండా, కనబడితే ఎవరికైనా అనుమానం వస్తుందని, అట్టి దుస్తులను భార్యకు తెలియనీయకుండా ఇంటిబయటే విడిచి వేశాడని తెలిపారు. తండ్రిని చంపిన కొడుకు పారిపోవడంతో కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారని, బంధువుల ఇళ్లలో తలదాచుకున్న రాజును పాలకుర్తిలో అరెస్టు చేసి రిమాండ్ అనంతరం జైలుకు పంపించామని తెలిపారు. నిందితుడు నుండి ద్విచక్ర వాహనంతో పాటు సెల్ఫోను స్వాధీనం చేసుకుని సీజ్ చేశామని వివరించారు. భూ సమస్య కోసం క్షణికావేశంలో తండ్రిని చంపడం అమానుషమని అన్నారు. హత్యలతో భూ సమస్య, నీటి వాటా పరిష్కారం కాదని, సమస్య పరిష్కారం కోసం గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధులతో పాటు గ్రామ పెద్దలను, పోలీసులను ఆశ్రయించి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. నిందితుడిని పట్టుకునేందుకు కృషి చేసిన పోలీసులను ఏసీపీ శ్రీనివాసరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తాళ్ల శ్రీకాంత్, పోలీస్ కానిస్టేబుళ్లు నరేష్, రాజేందర్, సోమేష్, శ్రావణ్ పాల్గొన్నారు.

జీవిత భీమా అవశ్యకత పై అవగాహన కల్పించాలి

వరంగల్ జిల్లా బ్రాంచ్ ఎస్‌బిఎంఈ రామ్ జీ



నవతెలంగాణ-వరంగల్

సమాజంలోని ప్రతి ఒక్కరికి జీవిత బీమా ఆవశ్యకతపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఎల్ఐసి ఏజెంట్ల పై ఉందన్నారు. బుధవారం వరంగల్ లోని భద్రకాళి దేవస్థానం ప్రాంగణంలో భారతీయ జీవిత బీమా సంస్థ ఏజెంట్ల తో ప్రత్యేక ఎండిఆర్టి సంకల్పం పూజా కార్యక్రమంను భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమైక్య అధ్యక్షుడు పబ్బా రాజా శ్రీనివాస్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ఎస్‌బిఎంఈ రామ్ జీ హాజరయ్యారు. వివిధ వర్గాలకు చెందిన వారికి అనువైన పాలసీలు విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వికాసాధికారులు నేరెళ్ల రాధాకృష్ణ, లింగమూర్తి, ప్రధాన కార్యదర్శి తండా అశోక్, కోశాధికారి శ్రీనివాస్, ప్రధాన సలహాదారు మల్లాడి రాజిరెడ్డి, జోనల్ నాయకులు శ్రీనివాసచారి, డివిజన్ నాయకులు తిప్పని సతీష్, మీడియా సెల్ సెక్రెటరీ మన్యం ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్ల పుట్టుకతో సంబరాలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



ఇనుగుర్తి మండల కేంద్రం లోని సింగిరెడ్డి రాములు కుమార్తె ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని విజయవాడ సమీపంలోని తుళ్లూరుకు చెందిన నాగేశ్వర్ రావుకు ఇచ్చి పది సంవత్సరాల క్రితం వివాహం చేశారు. గర్భవతి కావడంతో గర్భం దాల్చిన నాటి నుండి ప్రసవం వరకు కూడా ఇనుగుర్తి పి.హెచ్.సిలో ట్రీట్మెంటు తీసుకున్నారు. కాగా గత నెల 31వ తేదీన మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో రజిత పండంటి ఆడ పాప కిజన్మనిచ్చింది. కుటుంబ సభ్యులు పూల పల్లకిలోపూల రేకులు చల్లుకుంటూ, పూలల్లో నడుస్తూ ఇంట్లోకి నడిచి వెళ్ళేట్లు ఏర్పాటు చేసి ఇంట్లోకి స్వాగతించారు. ఆడబిడ్డ పుడితే పడేసే పాపవు తల్లి దండ్రులకు కనువిప్పు కలిగించేలా స్వాగతం పలికారని గ్రామస్థులు ఆ కుటుంబ సభ్యులను అభినందించారు.

వన భోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ-బచ్చన్నపేట

గోపా వన బోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ ఇన్చార్జ్ వేముల లక్ష్మణ్ గౌడ్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లా కేంద్రం లోని చంపక్ హిల్స్ దగ్గర మెయిన్‌రోడ్‌లో ఉన్నా మామిడి తోటలో ఈ నేల 8 వ తేదినా గోప జనగామ జిల్లా వారి అద్వర్యంలో నిర్వహించే క్యాలేండర్ మరియు ఆత్మీయ వన బోజనాలు కార్యక్రమాన్ని విజయవంతం చేయలని గోప జనగామ నియోజక వర్గ ఇంచార్జి వేముల లక్ష్మణ్ గౌడ్ కొరారు. సమావేశంలో నర్మెట్ట శ్రీధర్ గౌడ్, ఆరె సతీష్ గౌడ్, ఎలికట్టె నాగరాజు గౌడ్, ముసిని బాను గౌడ్, ధూడల నాగరాజు గౌడ్, ఎలికట్టె శ్రీనివాస్ గౌడ్, నర్మెట్ట ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడిగా రాజ్ కుమార్

నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండల కేంద్రానికి చెందిన చందు రాజ్ కుమార్ ను భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షునిగా నియమించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రామచంద్రరావు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా, చురుకైన వ్యక్తిగా కొనసాగినందున పార్టీ బలకోవటానికి కృషి చేసినందుకు, ఆయన చేసిన సేవలను గుర్తించి రాజ్ కుమార్ ను మండల అధ్యక్షుడిగా ఎంపిక చేసినట్లు తెలిపారు. తన నియమాకానికి సహకరించిన గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోత్ హుస్సేన్ నాయక్, యువ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, రతి రామ్ తండా ఎంపీటీసీ గుగులోతు మదన్ నాయక్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బీరవెల్లి సురేందర్ రెడ్డి, జిల్లా నాయకుడు నల్లాని పాపారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు వెంకన్న, జిలకర యాకయ్య తాళ్లపల్లి వాసు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు

ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నెల్లికుదురు


పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించాలని లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ క్వాలిటీ ఆఫీసర్ మహంకాళి బుచ్చయ్య అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులతో ప్రత్యేక తరగతుల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని నెల్లికుదురు ప్రాథమిక పాఠశాలలో సందర్శించి తరగతి గదిలో తరగతి గదిలో ఉపాధ్యాయుడు పాఠ్యాంశాన్ని బోధిస్తున్నప్పుడు విద్యార్థుల ప్రతిస్పందనను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గుగులోతు రాము, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, రాజయ్య, ఇంద్రసేనారెడ్డి, ఉపాధ్యాయులు సాయిలు, లక్ష్మణ్, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్, డైరీ ఆవిష్కరణలు







నవతెలంగాణ-నెల్లికుదురు

టిపిటిఎఫ్ క్యాలెడర్ డైరీ ఆలేరు గ్రామ జడ్పీ హెచ్ఎస్ నోడల్ ఆఫీసర్ ఏ వెంకటేశ్వర్ల చేతుల మీదుగా ఆవిష్కరించినట్టు టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె బిక్షపతి మండల ప్రధాన కార్యదర్శి సంఘ శ్రీనివాస్ బుధవారం తెలిపారు ఈ సందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి కే. బిక్షపతి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదిలీలు వెంటనే చేపట్టాలని, పెండింగులో ఉన్న డి ఎపిఆర్ సి బిల్లులను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల ప్రధాన కార్యదర్శి సంగ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగులకు శాపంగా మారిన సిపిఎస్ విధానంను రద్దుచేసి పాత పెన్షన్ విధానంను అమలు చేయాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి. ఉదయ్ కిరణ్, ఎస్. ప్రవీణ్ కుమార్,కే. జయప్రకాష్, వి. సురేష్, వి.సురేష్ రెడ్డి, జే.పురుషోత్తం గౌడ్,అనిత, స్రవంతి, బి.నర్సయ్య, వి. శ్రీనివాస్, ఓ.సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

వేవా క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పెద్దవంగర

విశ్వకర్మ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను తహశీల్దార్ రమేష్ బాబు, ఎస్సై ఎస్కే రియాజ్ పాషా బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రాజు, ఆర్ఐ భూక్య లష్కర్, వేవా డివిజన్ గౌరవ అధ్యక్షుడు బోగోజు భద్రయ్య చారి, జర్నలిస్టులు రంగు లక్ష్మణ్ గౌడ్, బారి విక్రమ్ యాదవ్, పానుగోతు బాలాజీ నాయక్ పాల్గొన్నారు.

టిఎస్ యూటీఎఫ్ క్యాలెండర్

నవతెలంగాణ-దోర్నకల్

టిఎస్ యూటీఎఫ్ 2023 క్యాలెండర్ ను ఎంపిడిఓ అపర్ణ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల పిల్లల విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషిచేస్తు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేవిధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జివివేక్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ అజీజ్, శివ ప్రసాద్, సీనియర్ నాయకులు కాసు మాధ్రెడ్డి, సంగయ్య, మండల ఉపాధ్యక్షులు దేవేందర్, అమీనా బీరామకృష్ణ, డేవిడ్, సీతారాములు, రాములు, పి.బి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పాలకుర్తి

ఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతులను వెంటనే చేపట్టేందుకు షెడ్యూల్‌ను విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు టి.హేమలత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గల మానవ వనరుల కేంద్రంలో బుధవారం పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, మండల విద్యాశాఖ నోడల్ అధికారి ఎన్.యాకయ్య, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు వీరమల్ల బాబయ్యతో కలిసి టీఎస్ యుటిఎఫ్ 2023 క్యాలెండర్ డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి చిదురాల రమేష్,గంధసిరి ప్రసాద్, ఆర్.ప్రసాద్,ఆర్. సరస్వతి, వై. విజయరాణి, కే. అశోక్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు శాగా నరసయ్య, జిల్లా అకాడమిక్ సెల్ సభ్యులు తోట వెంకటే, వంగా నాగరాజు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్...

నవతెలంగాణ-తొర్రూరు

ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక హైస్కూల్ జరిగిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో తొర్రూర్ మండల అధ్యక్షులు ఈ రమేష్, ప్రధాన కార్యదర్శి డి యాకూబ్, జిల్లా కోశాధికారి కె.నాగమల్లయ్య, జిల్లా కార్యదర్శి కే.బిక్షపతి, ఏ.వెంకన్న,మండలబాధ్యులు జి.రంజిత్, లక్ష్మణ్, నరసింహస్వామి, జావేద్, రాజు, స్వాతి,యాకయ్య, సోమయ్య పాల్గొన్నారు.

పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో బుధవారం పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూక్య రాములు, ఉగ్గే రమేష్ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ లింగారెడ్డి, ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ రమేష్ బాబు, పిఆర్‌టియు రాష్ట్ర బాధ్యులు ఎండి.గఫర్, దుంపేటి విశ్వనాథం గారు, కల్లూరి వెంకటేశ్వర్లు, దీకొండ నరసింహారావు,నరసింహ స్వామి, ఫరీద్,ప్రణయ్, సురేష్, జిల్లా శాఖ బాధ్యులు గొలుసు లక్ష్మయ్య, లింగమూర్తి, గణేష్, మండల శాఖ బాధ్యులు కోతుల కుమార్ అసోసియేట్ అధ్యక్షులు మరియు పిఆర్టియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథకాలతో కూడిన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నర్మెట్ట

జనగామ జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప గారు రూపొందించిన కేంద్ర ప్రభుత్వ సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలతో కూడిన క్యాలెండర్‌ను నర్మెట్ట తరిగొప్పుల మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు రాజు నాయక్ మరియు తరిగొప్పుల మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం నర్మెట మండల కేంద్రంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బేజాడీ బీరప్ప మాట్లాడుతూ ఈ క్యాలెండర్‌లోని సమాచారాన్ని ప్రజల అందరికీ చేరవేసే విధంగా ముందస్తు ముందుకు వెళ్లాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు అఫ్జల్, మాజీ మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్, నర్మెట్ట మండల ఉపాధ్యక్షులు చిర్రా తిరుపతిరెడ్డి, నర్మెట మండల ప్రధాన కార్యదర్శి పిన్నిటి శ్రీనివాస్ రెడ్డి, తరిగొప్పుల మండల ప్రధాన కార్యదర్శి రామ్ బ్రహ్మాచారి, జిల్లా కిసాన్ మోర్చా వైస్ ప్రెసిడెంట్ రామ్ నర్సారెడ్డి, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి బైకన్ రంజిత్, సోషల్ మీడియా కన్వీనర్ కలకుంట్ల రాజేందర్, భూత అధ్యక్షులు పాతూరి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా ప్రమీల

నవ తెలంగాణ-పర్వతగిరి

బిఆర్ఎస్ మండల మహిళా విభాగం మండల ప్రధాన కార్యదర్శిగా మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన తక్కళ్ళపెల్లి ప్రమీలను వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ మండల కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పర్వతగిరి బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నియమించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా తక్కలపల్లి ప్రమీల మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యత ఇచ్చినందుకు పార్టీ నిర్మాణానికి క్రమశిక్షణతో పనిచేస్తానని తెలిపారు. నాకు బీఆర్ఎస్ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లునావత్ కమల, జడ్పిటిసి బానోత్ సింగులాల్, పర్వతగిరి పిఎసిఎస్ చైర్మన్ మనోజ్ కుమార్,మాజీ ఎంపీపీ, ప్రస్తుత గ్రంథాలయం డైరెక్టర్ రంగు రజిత, చౌటపల్లి ఎంపిటిసి మట్టపల్లి లావణ్య, మాజీ మహిళా విభాగం అధ్యక్షురాలు చెన్నూరు జయ పాల్గొన్నారు.






మంత్రి ఎర్రబెల్లికి శుభాకాంక్షలు తెలిపిన సీఐ,ఎస్ఐలు

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ను పాలకుర్తి సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్, ఎస్సై తాళ్ల శ్రీకాంత్ లు బుధవారం హనుమకొండలో గల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లా డుతూ కొత్త సంవత్సరంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా శాంతిభద్రతలను కాపాడడంలో పోలీసులు దృష్టి పెట్టాలని సూచించారు.

ఏఎంసీ చైర్మన్ దంపతులకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు, స్వరూప దంపతులకు మార్కెట్ కార్యదర్శి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు బుధవారం తెలిపారు. ఆయన వెంట సిబ్బంది విజయ్, తాటికొండ శ్రీనివాస్, డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అడ్డుపడుతున్న బీజేపీ,కాంగ్రెస్: ఎమ్మెల్యే



నవతెలంగాణ-తరిగొప్పుల

కేంద్రంలో నుండి తెలంగాణకి రావలసిన నిధులు రాకుండా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అడ్డు పడుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి బుధవారం అన్నారు. మండల కేంద్రంలో ఎంపీపీ జొన్న గొని హరిత సుదర్శన్ గౌడ్, అధ్వర్యంలో మండల సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈసందర్భంగా పలుశాఖల అధికారులు తమతమ నివేదికలు సమర్పించారు. అనంతరం సర్పంచ్‌లు తమ గ్రామలల్లో నెలోకొన్న సమస్యలను సభలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీజేపీ, కాంగ్రెస్ పార్టీ కుట్రలు పన్నుతున్నారని, ఎలాంటి అడ్డంకులు సృష్టించినా మన ప్రియతమ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు రాష్ట్రంను దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ముద్దసాని. పద్మజ వెంకట్ రెడ్డి,తహసిల్దార్ రామారావు, ఎంపిడిఓజయరాం, పలు గ్రామాల సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్నారై రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ప్రవాస భారతీయుడు చర్లపాలెం గ్రామవాసి అనుమాండ్ల రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళ పెల్లి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పుట్టిన గ్రామ రుణాన్ని తీర్చుకునేందుకు ప్రతి సంవత్సరం ఎన్నారై రాజేందర్ రెడ్డి పుట్టినరోజు వివాహ వేడుకలకు పేద విద్యార్థులకు చేయూతనందిస్తూ ప్రభుత్వ బడులు గ్రామాభివృద్ధి కోసం నిరంతరం ఎంతో కృషి చేస్తున్నాడని అన్నారు. ఇలాంటి గొప్ప మనసున్న వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని పేద విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి పదో తరగతి నుంచి ఒకటో తరగతి వరకు ప్రతిభ చాటిన విద్యార్థులకు 50 వేల నగదు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలోడిఆర్డిఏ అడిషనల్ పిడి సట్ల వెంకట్, సర్పంచ్ సట్ల నాగలక్ష్మి, ఎంపీటీసీ ధర్మారపు కిరణ్, ప్రధానోపాధ్యాయులు తండా ప్రభాకర్ గౌడ్, కపాకర్ రాజు, చిట్టిమల్ల మహేష్, విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సురక్షితమైన ప్యాడ్స్ వాడాలి : నిహారిక



నవతెలంగాణ-దేవరుప్పుల

విద్యార్థినిలు,మహిళలు రుతు సంక్రమణ సమయంలో సురక్షితమైన ప్యాడ్స్ వాడాలని ఉపాధ్యాయురాలు నిహారిక తెలిపారు.బుధవారం పాఠశాలలోని 58 మంది విద్యార్థులకు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ సెక్రటరీ అండ్ అడ్మినిస్ట్రేటివ్ ప్రొఫెషనల్ సంస్థ మరియు పాఠశాల ఉపాధ్యాయులు కలిసి సంవత్సరంకు సరిపడే నాప్కిన్సును, లెగ్గింగ్లను విద్యార్థిలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీలత ఉపాధ్యాయులు రజిని దేవి, రమాదేవి, చంద్రకళ, లక్ష్మణ్ జి తదితరులు పాల్గొన్నారు.

సేవారత్న జాతీయ అవార్డును అందుకున్న జంగిటి నరేష్

నవతెలంగాణ-బచ్చన్నపేట



కల్మషం లేని మనస్తత్వం, అందరి మంచికోరే వ్యక్తిత్వం..ఎంత ఎదిగినా ఒదిగి ఉండే నిగర్వి.. ఎల్లప్పుడూ నవ్వుతూ ఆత్మీయంగా పలకరించే మంచి మనసున్న మారాజు అన్యాయం, అక్రమాలను సహించని ఆర్టీఐ ఆక్టివిస్టు, ప్రశ్నించేగొంతుక, లినేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగిటి నరేష్ ఈ రోజు హైదరాబాద్‌లో సావిత్రి భాయ్ పూలే192వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మహాజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో సోషల్ ఆక్టివిటీ(సేవల) విభాగంలో సేవారత్న జాతీయ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరు అయిన సాహిత్య నిపుణులు శ్రీ గోరేటి వెంకన్న, తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ ఛైర్మెన్ జూలూరి గౌరీశంకర్, అవార్డు ప్రదానోత్సవ రూపకర్త, మహాజన సాహిత్య అకాడమీ రాష్ట్ర కో కన్వనర్ గద్దల మహేందర్ గారికి హదయపూర్వక ధన్యవాదాలు, ముఖ్య అతిథులు గోరేటి వెంకన్న, జూలూరి గౌరీశంకర్‌లు మాట్లాడుతూ చిన్న వయస్సులో జాతీయ సేవారత్న అవార్డు అందుకున్న జంగిటి నరేష్‌ను అభినందించారు. ఇలాగే కొనసాగితే భవిష్యత్‌లో సేవల విభాగంలో పెద్దల సభలోస్థానం ఉంటుందని కొనియాడారు.

పరశురాములు మృతి పార్టీకి తీరని లోటు

నవతెలంగాణ-పెద్దవంగర

గద్దల పరుశురాములు అకాల మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. మండలంలోని అవుతాపురం వార్డు సభ్యలు గద్దల పరుశురాము (48) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని పార్టీ నాయకులతో కలిసి వారు సందర్శించి, నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. వారి వెంట నాయకులు సలీదండి సుధాకర్, బొమ్మెరబోయిన రాజు, గ్రామ అధ్యక్షుడు పోలుకొండ కృష్ణమూర్తి, కనుకుంట్ల వెంకన్న, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు చిలుక బిక్షపతి, బెల్లంకొండ సోమనర్సయ్య, చింత వెంకటసోములు, గద్దల కొమురయ్య, చిలుక యాకసోములు ఉన్నారు.